


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:241 శనివారం 25-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై

# సీఎం తీవ్ర దిగ్భ్రాంతి




### -దుబాయ్ నుండి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని ఆదేశం

### - సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న హెూం మంత్రి అనిత, డిజిపి మరియు జిల్లా కలెక్టర్

**అమరావతి, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్)**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నేటి తెల్లవారు జామున కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ఘోర అగ్ని ప్రమాదానికి గురై పలువురు మరణించడం, మరికొంత మంది తీవ్రగాయాలు పాలు కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన అక్కడ నుండే రాష్ట్ర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. హెూంమంత్రి, రవాణా శాఖ మంత్రి, సీఎస్, డీజీపీ, స్థానిక డీఐజీ, జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులు మరియు బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతుల సంఖ్య పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని, మృతదేహాలను గుర్తించి కుటుంబాలకు అప్పగించాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, ఘటనపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలంటూ సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లిన రవాణా శాఖ మంత్రి**

బస్సు ఘోర ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి హుటాహుటిన ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేసిన ఆయన, ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొన్నారు. క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగంగా చేపట్టాలని రవాణా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. మృతుల వివరాలు త్వరగా గుర్తించి వారి కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని సూచించారన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యశాఖకు సూచనలు జారీ చేశారన్నారు.

## "లక్ష్యం" వార్షిక మాస పత్రికను నిరాడంబరంగా ఆవిష్కరించిన నగర కమిషనర్, మేయర్

- విశ్లేషణాత్మక కథనాలతో సంచికలు సాగడం పట్ల ఎడిటర్ చల్లాకు అభినందన
- సామాజిక శ్రేయస్సే లక్ష్యంగా "లక్ష్యం" పయనించాలని పిలుపు








**గుంటూరు అక్టోబర్ 24 లక్ష్యం ప్రతినిధి**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ,సమస్యల పరిష్కారం, ధ్యేయంగా లక్ష్యం దినపత్రిక, మాసపత్రిక ,ఎలక్ట్రానికమీడియా పయనించడం అభినందనీయమని ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ కూడలిలోని నగర కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో లక్ష్యం వార్షిక 'మాసపత్రిక' ప్రతుల ఆవిష్కరణ జరిగింది. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ,మేయర్ రవీంద్ర చేతులమీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా హెడ్ చల్లా మధుసూదన్ రావు ,జనరల్ మేనేజర్ మోహన్ ,జిల్లా ఇన్చార్జ్ విగ్నేష్ ,యాడ్స్ఇంచార్జ్ ప్రసాద్, సంపాదకీయ వర్గ సభ్యులు పబ్బరాజు నాగేశ్వరరావు పాల్గొన్నారు. కమిషనర్ ముఖచిత్ర కథనంతో సంచిక వెలువడడం పట్ల నగర మేయర్ రవీంద్ర ,కమిషనర్ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. సందేశాత్మక, విశ్లేషాత్మక కథనాలతో సంచికను రూపొందించడం పట్ల చల్ల మధుసూదన్ రావుకు అభినందనలు తెలిపారు .లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ద్వారా దినపత్రిక, మాసపత్రిక ,ఎలక్ట్రానిక్ మీడియా , ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ,వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడంహర్షదాయకమన్నారు.ప్రజా చైతన్యమేలక్ష్యంగా పురోగమించాలన్నారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పేదల చెంతకు చేరేలా కూడా లక్ష్యం కృషి సాగించాలని కోరారు.అవినీతి రహిత సమాజ స్థాపనలో లక్ష్యం మీడియా భాగస్వామ్యం కావాలని కాంక్షించారు .స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం, స్వచ్ఛ గుంటూరు కోసం, హరిత ఆంధ్రప్రదేశ్ కోసం, హరిత గుంటూరు కోసం ప్రజలను చైతన్యపరిచే విధంగా లక్ష్యం మీడియా గ్రూపులు ముందుకు సాగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ముక్తకంఠంతో ఆకాంక్షించారు .సమాజంలో జరిగే ఘటనలను వాస్తవంగా ప్రపంచానికి తెలియజేయాలన్నారు. అవాస్తవాలు ,అర్ధసత్యాలు ప్రచారం చేస్తే జర్నలిజం యొక్క నైతిక విలువలు పడిపోతాయని అన్నారు. లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా,జర్నలిస్టు విలువల కోసం, జర్నలిజం విలువలకోసం పయనించాలని ఆకాంక్షించారు. పిలుపునిచ్చారు.సమాజంలోని అభాగ్యులు, విధి వంచితులు, రోగగ్రస్తులసమాచారానీ,వెలుగులోకి తెచ్చి , వారికి అండగా ,ఆలంబనగా లక్ష్యం మీడియా పురోగమించాలని, ఆ దిశగా విజయవంతం కావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ,మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఏపీకి గూగుల్

## డేటా సెంటర్ రావడం

### వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది




## బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది




# అడవులు జాతి సంపద...

## ప్రతి అంగుళం అమూల్యం





- అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించం
- శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక
- దేశ అవసరాలకు తగిన కలప రాష్ట్రం నుంచి అందిద్దాం
- ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి
- అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలి
- గ్రేట్ గ్రీన్ వాల్ రాష్ట్రానికి వరం కావాలి
- అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం
- రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల వర్క్ షాప్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**(లక్ష్యం న్యూస్)అమరావతి..**

కొండపావులూరు (గన్నవరం): అక్టోబరు 24, అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు తావుండదు. రాజీకి తావుండదు. అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడవుల రక్షణ విషయంలో మార్గదర్శకం చేస్తున్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, అప్పటి వ్యవస్థలో అధికారులు ఎందుకు మిన్నకుండిపోయారో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండల, కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి

## యమునోత్రి ,కేదార్‌నాథ్

# ఆలయాల మూసివేత



**(రుద్రప్రయాగ్/ఉత్తరకాశీ,నుంచి)**

శీతాకాలం రావడంతో అధికారులు హిమాలయాల్లోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, యమునోత్రి ఆలయాలను ఉత్తరాఖండ్ మూసివేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు ముగింపు ఉత్సవాలు బాగా ఘనంగా జరిగాయి. రుద్రప్రయాగ్ నుంచి కేదార్‌నాథుడి పల్లకి ఊరేగింపు ఆర్మీ మేళతాళాలు, సుమారు పది వేల మంది భక్తుల నినాదాల తో ఘనంగా ప్రారంభమయింది. ఈ ఊరేగింపు శనివారం నాటికి ఉఖీమర్‌లోని ఓంకారేశ్వర ఆలయానికి చేరుకోనుంది. మిగిలిన ఆరునెలల పాటు ఆ ఆలయంలో కేదార్‌నాథుడు పూజలందుకుంటాడు. ఈ ఉత్సవాల్లో ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామీతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది చార్‌ధామ్ యాత్ర చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్ ఆలయాలను అధికారులు మూసివేయగా, బద్రీనాథ్ ఆలయాన్ని నవంబరు 25న మూసివేయనున్నారు. మంచు, తీవ్రమైన చలి కారణంగా ప్రతి సంవత్సరం అక్టోబరు- నవంబరు నెలల్లో ఈ ఆలయాలను మూసివేసి ఏప్రిల్- మే నెలల్లో తిరిగి తెరుస్తారు

## బస్సు ఘోర ప్రమాదం తీవ్రంగా కలచివేస్తోంది



**తాడేపలి , అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్)**

కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ఘోర ప్రమాదంపై వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన ఎంతో కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించిన ఆయన.. వాళ్లకు ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని, అలాగే.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో వైయస్ జగన్ సంతాపం తెలిపారు.

## గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల మంత్రి డీఎస్ బీవీ స్వామి ప్రత్యేక శ్రద్ధ

### తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినికి ప్రత్యేక వైద్యం చేయించి ప్రాణాలు కాపాడిన మంత్రి

### సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి డీఎస్ బీవీ స్వామికి విద్యార్థిని, తల్లితండ్రుల కృతజ్ఞతలు

**అమరావతి, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్)**

డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినికి మంత్రి ప్రత్యేక చొరవతో వైద్యం చేయించి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే...నెల్లూరు జిల్లా రాపూరు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో 6 వ తరగతి విద్యార్థిని ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురికాగా హాస్టల్ వార్డెన్, సిబ్బంది గూడూరులోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న మంత్రి స్వామి తిరుపతి జిల్లా కలెక్టర్ ,



డాక్టర్లతో మాట్లాడి విద్యార్థినిని తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చేర్పించి ప్రత్యేక వైద్యం చేయించారు. ప్రస్తుతం విద్యార్థిని ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకుని ఆరోగ్యం నిలకడగా ఉంది. మరికొద్ది రోజుల్లో విద్యార్థినిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు.ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి విద్యార్థిని, ఆమె తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తీవ్ర అనారోగ్యానికి గురైన 30 మందికి పైగా అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పోరేట్ ఆస్పత్రులలో మంత్రి వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.

## బస్సు ప్రమాదంపై షర్మిల తీవ్ర దిగ్భ్రాంతి..

**అమరావతి, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్)**



ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు.కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందనిఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని షర్మిల సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, మృతుల సంఖ్య పెరగకుండా చూడాలని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, ఈ ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 19 మంది సురక్షితంగా ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో ఫోరెన్సిక్ నిపుణులు వాటిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

## ఇండియా లో జూనియర్ హాకీ ప్రపంచ కప్..

**న్యూ ఢిల్లీ నుంచి**

భారత్ లో నవంబర్-డిసెంబర్ నెలల్లో జరగనున్న జూనియర్ హాకీ ప్రపంచ కప్ నుంచి పాకిస్థాన్ వైదొలిగినట్లు అంతర్జాతీయ హాకీ సమాఖ్య శుక్రవారం నాడు ప్రకటించింది. నవంబర్ 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు చెన్నై, మధురైలలో జూనియర్ హాకీ ప్రపంచ కప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. పాకిస్థాన్ తప్పుకున్నట వల ఆ స్థానంలో మరో జట్టును ప్రకటిస్తామని హాకీ సమాఖ్య తెలిపింది.టోర్నీలోని గ్రూప్ 'బీ'లో భారత్, చిలీ, స్విట్జర్లాండ్, పాకిస్థాన్ దేశాలు ఉన్నాయి. ఇప్పుడు పాకిస్థాన్ తప్పుకోవడంతో ఏ జట్టును భర్తీ చేస్తారో వేచి చూడాలి.

# ఏపీకి గూగుల్
## డేటా సెంటర్ రావడం
## వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది

(మొదటిపేజీ తరువాయి )

- మాతో చేతులు కలిపిన తర్వాత మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్
- ఏపీకి 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే
- దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది
- విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది
- మెల్ బోర్న్ లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షో లో మంత్రి నారా లోకేష్
- విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

**మెల్ బోర్న్(ఆస్ట్రేలియా):** ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆరో రోజు.. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(%ూ×దీజ%) ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ ది రెసిడెన్సీ హాల్ లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ కు ఆహ్వానించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేశంలో మీ పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను ఎందుకు పరిగణించాలో మూడు ప్రధాన కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. దీనివల్ల దేశంతో పాటు ఏపీలో కూడా సాఫీగా పెట్టుబడులు పెట్టేందుకు మీకు సహకారం లభిస్తుంది. ఏపీలో 50శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. మాతో చేతులు కలిపిన తర్వాత మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్రెండో కారణం.. ఏపీ స్టార్టప్ స్టేట్. చేపట్టిన పనులు పూర్తిచేయాలనే ధృడసంకల్పంతో ఉన్నాం. మీరు ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. మొదటగా మేం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తాం. ఆయా ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తాం. ప్రాజెక్ట్ ఏ దశలో ఉందో, ఏం చేయాలో తెలుసుకుంటాం. ఉదాహరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఓ కంపెనీకి భూమి కేటాయింపు ప్రస్తుత పరిస్థితి, ఫైల్ ఎక్కడ ఉందో, క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందో అన్న వివరాలు పంపించాం. ఇచ్చిన హామీని అమలుచేయడం మాకు చాలా ముఖ్యం. మీ ప్రాజెక్ట్ ను నిరంతరం ఫాలో అప్ చేస్తాం. మీరు నిర్దేశించిన సమయం కంటే వేగంగా పూర్తిచేయడమే మా లక్ష్యం. లిఏపీకి గూగుల్ సంస్థ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉందిఏపీకి గూగుల్ డేటా హబ్ గురించి అందరూ వినే ఉంటారు. దాని వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉంది. ఆ సంస్థ నాయకత్వం మొదట వచ్చినప్పుడు నేను స్వయంగా వాళ్లను తీసుకెళ్లి ప్రాజెక్ట్ వచ్చే స్థలాన్ని చూపించాను. తర్వాత నేను వారి కార్పోరేట్ కార్యాలయానికి వెళ్లి ఎందుకు ఏపీని ఎంచుకోవాలనే అంశంపై వారిని ఒప్పించాను. తర్వాత గూగుల్ నాయకత్వం వచ్చి ముఖ్యమంత్రి గారిని ఏపీలో కలిశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పులు చేయాలని వారు కోరారు. ప్రధానమంత్రి మోదీ గారు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారితో మాట్లాడి అవసరమైన విధానపరమైన సవరణలు చేశాం. దీంతో గూగుల్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. భారతదేశం గ్లోబల్ డేటా సెంటర్ హబ్ గా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.

# కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై
# సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి )

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని, అన్ని జిల్లాల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖను ఆదేశించారు. ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమై ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు.

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం శాఖ మంత్రి హామీ..**

రాష్ట్ర హోం మరియు విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనిత కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు మృతి చెందడంపై ఆమె తీవ్ర విచారం తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్న హోం మంత్రి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన వ్యవసాయ శాఖ మంత్రి**

%రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బస్సు ఘోర అగ్నిప్రమాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాల్సిందని అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన ఆయన, మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేయగా, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించే విధంగా తగు భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

**దుబాయ్ పర్యటనలోనున్న రహదారులు %డ% భవనాల శాఖ మంత్రి తీవ్ర విచార వ్యక్తం..**

కర్నూలు జిల్లాలో బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటనపై దుబాయ్ పర్యటనలోనున్న రాష్ట్ర రహదారులు %డ% భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దుబాయ్ నుంచే జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణ మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైతే వారిని హైదరాబాద్‌కు తరలించాలని మంత్రి ఆదేశించారు. అనేక మంది ప్రయాణికులు సజీవదహనమైన వార్త తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ, ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఆరోగ్య శాఖ మంత్రి..**

కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి ఆదేశాలు జారీ చేశారు. బస్సులోనే భౌతిక అవశేషాలు ఉన్నందున, అవసరమైతే ఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ వైద్యులను ఘటన స్థలానికి పంపించి, మృతులను గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాలు సేకరించాలన ఆదేశించారు. మృతదేహాల తరలింపుకు మహాప్రస్థానం వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో 12 మంది ఆసుపత్రిలో చేరగా, ప్రాథమిక చికిత్స అనంతరం వారిలో ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారని, ఒకరి పరిస్థితి నిలకడగానే ఉందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

లిబస్సు ఘోర ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ జరపాలన్నమంత్రి ఫరూఖ్%ొ.

%రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్న ఆయన, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులకు అవసరమైన వైద్య సేవలు తక్షణం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని మంత్రి ఫరూక్ సూచించారు.

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి...**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందడంపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి...

%రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కర్నూలు బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందజేయాలని సూచించారు.

**తక్షణ సహాయక చర్యలు చేపట్టిన కర్నూలు జిల్లా యంత్రాంగం...**

కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు కర్నూలు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. ప్రమాద స్థలానికి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తక్షణమే జరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి బస్సులో సుమారు 41 మంది ప్రయాణికులు ఉన్నారని, నేటి తెల్లవారుజామున 3 నుంచి 3:10 గంటల సమయంలో బస్సు ఒక బైక్‌ను ఢీకొనడం వల్ల ఇంధనం లీక్ అయి ప్రమాదం సంభవించిందని తెలిపారు. ఈ ఘటనలో 21 మంది సురక్షితంగా ఉన్నారని, మిగిలిన 20 మందిలో 11 మంది మృతదేహాలను గుర్తించగా, మిగిలిన వారిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది అని ఆమె తెలిపారు.ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు పలు కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 08518-277305, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూమ్ 9121101059, ఘటనాస్థలి కంట్రోల్ రూమ్ 9121101061, కర్నూలు పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ 9121101075గా ప్రకటించడం జరిగిందన్నారు. అదనంగా, ఆస్పత్రి హెల్ప్‌డెస్క్ నంబర్లు 9494609814 మరియు 9052951010 ద్వారా కూడా బాధితుల కుటుంబాలు సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది

(మొదటిపేజీ తరువాయి )

**అమరావతి, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్)**

కర్నూలు జిల్లాలో శుక్రవారం నాడు తెల్లవారుజామున ఘోర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురై మంటల్లో చిక్కుకోవడంతో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన నివారణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో ఎదురుగా వస్తున్న ఓ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో అదుపుతప్పిన బైక్ నేరుగా బస్సు ఇంధన ట్యాంక్‌ను తాకడంతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సు మొత్తం అగ్నికీలలు వ్యాపించడంతో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు బయటకు వచ్చే అవకాశం కూడా లేకుండా పోయింది. ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

# కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం.






**- ప్రమాదం పై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం..**
**- రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత..**

**(లక్ష్యం న్యూస్) కర్నూలు జిల్లా..**

కర్నూలు, అక్టోబర్ 24:-కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు..శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియం లో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ నెంబర్ డిడి 01%చీ% 9490 హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు... ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు.. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు.. ప్రమాద ఘటన తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 గంటల మధ్యలో జరిగిన తర్వాత 3.21 గంటలకు స్థానిక సిఐకు సమాచారం వచ్చిన వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ వారు వెంటనే ప్రమాద ఘటన స్థలం వద్దకు వచ్చి రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారన్నారు.. ప్రమాదఘటన గురించి సమాచారం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, డీజీపీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులకు సమాచారం చేరవేశారన్నారు...ఘటన గురించి ప్రజా ప్రతినిధులకు తెలిసిన వెంటనే ఉదయం 6.30 గంటలకు ఘటన స్థలం వద్దకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ కి సహాయ సహకారాలు అందించారన్నారు.. బస్సులో మొత్తం 39 మంది పెద్దవాళ్లు, 4 చిన్నపిల్లలు, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారన్నారు.. ఈ గుర్తు తెలియని వ్యక్తులు ఆరంగర్ చౌరస్తా దగ్గర ఎక్కడం జరిగిందని, అందులో ఒక్కరు దిగిపోయారన్నారు.. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్స్ట్రా ఉన్న డ్రైవర్ వెనుక భాగంలో ఉన్న ఎగ్జిట్ డోర్ ను పగలగొట్టడం ద్వారా ప్రయాణికులు వారికి వారే రెస్క్యూ ఆపరేషన్ చేసుకొని కొంతమంది ప్రయాణికులు బయటికి రావడం జరిగిందన్నారు.. 23 మంది పెద్దవాళ్ళు, 2 పిల్లలు, 2 డ్రైవర్లు మొత్తం కలిపి 27 మంది ప్రయాణికులు ప్రమాదం నుండి తప్పించుకొని సురక్షితంగా బయటికి రావడం జరిగిందన్నారు... గాయాలైన వారికి ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు... అదే విధంగా 17 మంది పెద్దవాళ్లు, 2 చిన్నపిల్లలు మొత్తం కలిపి 19 మంది చనిపోయారన్నారు.. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వారు 6 మంది అని, వీరిలో బాపట్ల కి సంబంధించిన ధాత్రి, నెల్లూరు కి సంబంధించిన ఒక కుటుంబంలో రమేష్, అనుజ మరియు వారి పిల్లలు శశాంక్, మౌనత లు , కోనసీమ నుండి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. తెలంగాణ రాష్ట్రం నుండి 6 మంది, ఒకరు ఒడిస్సా, ఒకరు బీహార్, ఇద్దరు తమిళనాడు, ఇద్దరు కర్ణాటక రాష్ట్రాల నుండి, ఒకరి మృత దేహం ఇంకా గుర్తించలేదన్నారు...

# అడవులు జాతి సంపద...
## ప్రతి అంగుళం అమూల్యం

(మొదటిపేజీ తరువాయి )

అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “అటవీ శాఖలో విభిన్నమైన బాధ్యతలు పంచుకోవడానికి సరిపడినంత సిబ్బంది లేరని ప్రతి సమీక్షలోనూ అధికారులు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సమస్య అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందు ఉంచాం. సిబ్బంది నియామకం వ్యవహారంలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలి. ఎలాంటి సిఫార్సులకు తావివ్వవద్దు. అడవుల్ని సంరక్షించాలంటే అటవీ శాఖ అధికారుల భద్రత ప్రధానమైనది. అటవీ సిబ్బంది భద్రత పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి స్పష్టతతో ఉంది. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. విధి నిర్వహణలో ఇబ్బందులు ఉంటే వ్యక్తిగతంగా నన్ను కలిసి సమస్యను చెప్పండి. శ్రీశైలం ఘటన నా దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నాను. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశాం. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దు. రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయి. డి-నోటిఫై చేసిన దానితో కలిపితే మొత్తం 31 శాతంగా ఉండవచ్చు అని అంచనా. అయితే ఉన్న అడవుల్లో ఎంత పచ్చదనం ఉంది? ఆక్రమణల నేపథ్యంలో ఎంత శాతం అడవులు మిగిలాయి అన్నది ప్రశ్నార్ధకంగా ఉంది. దీనిపై సమగ్ర సర్వే చేసి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలి. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలి. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరం. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం.

**గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్... గొప్ప ప్రయత్నం**

974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం మనది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంత రక్షణకు మడ అడవుల పెంపకం ప్రధానం. తీరం వెంబడి ఖాళీ ప్రదేశాల్లో తాటి చెట్లు, పాల్మిరా, పాడనస్ వంటి తీర ప్రాంత జాతుల మొక్కలు పునరుద్ధరణపై దృష్టి సారించి ఆకు పచ్చని గోడ నిర్మాణానికి కాల వ్యవధి పెట్టుకుని పని చేద్దాం. దీని వల్ల తీర ప్రాంతాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారికి బతుకు భరోసా లభిస్తుంది. అలాగే తుపాన్లు, సునామీల వంటి విపత్తుల నుంచి సహజ సిద్ధమైన రక్షణ పొందవచ్చు. సముద్ర జీవ జాతులను కాపాడవచ్చు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో తీర ప్రాంతం కోతకు గురవుతోంది. సంవత్సరానికి 10 అడుగులకు పైగా సముద్ర గర్భంలో కలసిపోతుంది. ఇలాంటి కోతలను కూడా మడ అడవుల పెంపకం ద్వారా నివారించవచ్చు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆంధ్రప్రదేశ్ అనేది ఒక గొప్ప ప్రయత్నంగా ప్రారంభిస్తున్నాం. దీన్ని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. లక్ష్యాన్ని అధిగమించేలా పనిచేయాలి.

**ఎర్రచందనం విత్తనాలు చల్లేందుకు ప్రణాళిక**

శేషాచలం అడవుల్లో 1987 ప్రాంతంలో హెలీకాప్టర్ల ద్వారా విస్తారంగా ఎర్రచందనం విత్తనాలు చల్లారు. అది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి బీజాలు వేసింది. ఆ తర్వాత అలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఇప్పుడు మరోసారి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు విస్తారంగా చల్లే కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాం. దీంతోపాటు ఎర్ర చందనం స్మగ్లింగ్ నిరోధంతోపాటు ఇతర రాష్ట్రాల్లో పట్టుబడుతున్న ఎర్రచందనాన్ని తిరిగి రాష్ట్రానికి రప్పించే చర్యలు తీసకుంటున్నాం. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్లిన సందర్భంగా ఆ రాష్ట్ర అటవీ అధికారులు మన రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తూ పట్టుకున్న రూ.110 కోట్ల ఎర్ర చందనాన్ని పట్టుకుని వేలం వేసుకున్నట్టు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుని ప్రభావవంతంగా పని చేయాల్సిన అవసరం ఉంది.బ్రిటీష్ హయాంలో అడవులు ఆదాయ మార్గాలుగా ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. మన దేశ అవసరాల కోసం ఏటా రూ.22 వేల కోట్ల విలువైన 900 లక్షల క్యూబిక్ మీటర్ల కలపను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అడవులను కాపాడుకుంటూనే, డీనోటిఫై చేసిన ప్రాంతాలను కలప పెంపకానికి ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతి చోటా కలప పెంచాలి. అవసరం అయితే పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యా శాఖలను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలి. అడవి ఆదాయ వనరుగా ఉంటేనే సిబ్బంది కొరత సమస్యను అధిగమించగలం. దేశానికి అవసరం అయ్యే కలపను రాష్ట్రం నుంచి అందించడంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలి.

**హస్త కళలకు అవసరమయ్యే వృక్షాలు పెంచాలి**

ఉడ్ బ్యాంక్స్ ఏర్పాటు, ఎకో టూరిజం మీద దృష్టి సారించాలి. పర్యావరణాన్ని రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని ప్రోత్సహించాలి. తద్వారా గిరిజన యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. అడవులను కాపాడుకుంటూ, గిరిజనుల జీవనాధారానికి ఇబ్బంది కలగకుండా చూడాలి. అడవుల అందాలను ప్రజలు ఆస్వాదించే ఏర్పాటు చేయాలి. కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంపై దృష్టి సారించాలి. అది భవిష్యత్ పర్యాటక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ముడి కలప కొరత ఉంది. అంకుడు, తెల్ల పొనికి చెట్లను విస్తృతంగా పెంచి ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ఇబ్బందులు లేకుండా చూడాలి. కళాకారుల అవసరానికి తగినంతగా సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కొండపల్లి బొమ్మల తయారీకి వినియోగించే తెల్లపొనికి చెట్ల పెంపకం సవాలుతో కూడుకున్న వ్యవహారం. అవి చాలా నెమ్మదిగా పెరుగుతాయి. వీటి వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలి. ఒక పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ముందుకు తీసుకువెళ్లాలి.మానవులు - జంతువుల సంఘర్షణను అరికట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి. రాష్ట్ర సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మదపుటేనుగుల సంచారం ఎక్కువగా ఉంది. చిత్తూరు జిల్లాలో సమస్య పరిష్కారానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తీసుకువచ్చాం. శ్రీకాకుళంలో తొమ్మిది ఆడ ఏనుగులు సంచరిస్తున్నట్టు సమాచారం ఉంది. ఇవి ఒడిశా నుంచి వచ్చాయి. ఒడిశాలో మైనింగ్ పెరిగిపోవడంతో అవి ఇటు వైపు వలస వచ్చినట్టు తెలుస్తోంది. మన రాష్ట్రంలో అవి



తిరుగుతున్న ప్రాంతం మొత్తం పంట పొలాలున్న ప్రాంతం. ఈ సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి వాటిని తిరిగి మళ్లించేందుకు చర్యలు తీసుకుంటాం.అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరపున మావంతు సహకారం అందిస్తాం. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం” అన్నారు.

**గ్రేట్ గ్రీన్ వాల్ పోస్టర్ల విడుదల**

ఈ సందర్భంగా గ్రేట్ గ్రీన్ వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవిష్కరించారు. అంతకు ముందు ఎన్ఐఆర్డీలోని నక్షత్ర వనాన్ని పరిశీలించి ప్రతి మొక్క వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. జమ్మి చెట్టును నాటారు.కార్యక్రమంలో తొలిగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. సుస్థిరమైన అభివృద్ధిని సాధించుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనేది స్వర్ణాంధ్ర విజన్ 2047 ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అటవీ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన ప్రణాళికలను అవగాహన కల్పించుటలో ఈ కార్యశాల ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఉపముఖ్యమంత్రికి రాష్ట్ర పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతికత ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (అటవీ) పి మల్లిఖార్జునరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్ఐడిఎం దక్షిణ క్యాంపస్ జాయింట్ డైరెక్టర్ కల్నల్ పియస్ రెడ్డి, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ అధిపతి డాక్టర్ పీవీ చలపతిరావు, అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్స్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ శాంతిప్రియ పాండే, రాహుల్ పాండే, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు తదితర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో పలు జిల్లాల అటవీ శాఖ అధికారులు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిశ,ఎయిడ్స్ / హెచ్ఐవి యూత్ ఫెస్టివ్ వారి రెడ్ రిబ్బన్ క్విజ్ కాంపిటీషన్ నందు సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని పి.ఎం.శ్రీ.ఏ.పీ.మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ బై.పి.సి.చదువుతున్న, ఎస్. శివప్రియాంక, సిహెచ్. హెప్సిబా అనే విద్యార్థులు మొన్న జరిగిన దిశ, ఎయిడ్స్ /హెచ్ఐవి యూత్ ఫెస్టివ్ వారు నిర్వహించిన రెడ్ రిబ్బన్ క్విజ్ కాంపిటీషన్ నందు జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించినందుకు డి ఎం హెచ్ ఓ మరియు డి వి ఈ వో చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు 4000 రూపాయల నగదును బహుమతిగా పొందారు మరియు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి.రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పల్నాడు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇటువంటి కార్యక్రమంలో బహుమతి పొందటం ఆనందంగా ఉందని, పిల్లలు భవిష్యత్తులోకూడా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని,తద్వారా వారు గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా సామాజిక అవగాహనను పొందుతారని, తోటి



వారికి అవగాహన కల్పిస్తారని, ఈపోటీ ప్రపంచంలో మంచి స్ఫూర్తిని పొందుతారని తెలియజేశారు. జిల్లా స్థాయిలో బహుమతి సాధించినందుకు ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తింపుకు AP ఎక్సైజ్ సురక్ష' యాప్ ప్రారంభం

## - ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు తన కార్యాలయంలో శుక్రవారం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్



యాప్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తించడానికి ఈ యాప్‌ను ఎక్సైజ్ శాఖ అధికారులు అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రజల సురక్ష మరియు మద్య సంబంధిత నేరాలను అరికట్టడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నాణ్యత లేని నకిలీ మద్యాన్ని విక్రయించి కోట్లు సంపాదించారని, ఎంతోమంది ప్రజల ప్రాణాలను బలి తీసుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ అన్ని రంగాల్లో జాగ్రత్తలు తీసుకుంటుందని అన్నారు. నకిలీ మద్యాన్ని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు.నకిలీ మద్యం వల్ల జరుగుతున్న హానులను దృష్టికి తీసుకుని, ఈ యాప్ ప్రారంభం చేయడం జరిగింది. ప్రజలు ఈ యాప్ ద్వారా మద్య బాటిల్స్ పై క్యూర్ కోడ్ స్కాన్ చేసి, అసలైనదా, నకిలీదా అని తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, దీని ద్వారా మద్యం యొక్క మూలం, మాన్యుఫాక్చరింగ్ డేట్, ఎక్స్‌పైరీ వివరాలు తెలుస్తాయని వివరించారు. ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంఠ మాట్లాడుతూ, "ఈ యాప్ ఆధారంగా ప్రజలు నకిలీ మద్యం గుర్తించి, సమస్యలు ఎదురైతే యాప్‌లోనే ఫిర్యాదు నమోదు చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి" అని తెలిపారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ సీఐ సోమయ్య, సిబ్బంది, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి, పత్తి పైర్ల లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

**లక్ష్యం,రాజుపాలెం,-**
వరి ,పత్తి పంటలతో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి పి.వెంకట నరసయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిగూడెం , రాజుపాలెం గ్రామాలలో క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో రైతులు పత్తి మరియు వరి పైరులలో సరైన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలో ప్రస్తుతం పూత, కాయ ఉందని పొలంలో నీరు నిల్వ ఉన్నట్లయితే వీలైనంత త్వరగా నీటిని బయటకు పంపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ఒక ఎకరాకు 20 - 25 కిలోల యూరియా మరియు 10 -15 కిలోల పొటాష్ ఎరువులను అందించాలి. నీరు పోయే అవకాశం లేనప్పుడు 2% పొటాషియం నైట్రేట్ లేదా 2% మెగ్నీషియం సల్ఫేట్ ను 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు అందించాలని తెలిపారు. దీని ద్వారా పండుఆకు తెగులును కూడా సమర్థవంతంగా అదుపులో ఉంచవచ్చును. అదేవిధంగా బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరాకు 600గ్రా మరియు స్ట్రెప్టోసైక్లిన్ 20గ్రా చొప్పున పిచికారీ చేయాలని తెలిపారు. అదేవిదంగావరి పైరు దుబ్బు, సుంకు దశలో ఉన్నందున పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలి. బ్యాక్టీరియా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున 0.2గ్రా ప్లాంటోమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. కాండంకుళ్ళు నివారణకు 2గ్రా కార్బన్డిజం ం మంకోజెబ్ అనే శిలీంద్ర నాసిని మందును గాని లేదా ఒక లీటర్ నీటికి 1మి.లీ వాలిడామైసిన్ కానీ పిచికారి చేయాలని తెలిపారు. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులును గమనించినట్లయితే నత్రజని ఎరువులను నిలుపుదల చేసి పొటాషియం ఎకరానికి 15-20 కిలోలు



పత్తి పంటను పరిశీలిస్తున్న రాజుపాలెం మండల వ్యవసాయాధికారి పి.వెంకట నరసయ్య.

చొప్పున వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో , గ్రామ వ్యవసాయ సహాయకులు ఉమామహేశ్వర రెడ్డి మరియు గలీబిషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొల్లిపర గంగానమ్మ తల్లి పెద్ద కొలుపులకు ముహూర్తం ఖరారు...!



**కొల్లిపర అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర గ్రామంలో వేంచేసివున్న గంగానమ్మ తల్లి కొలువులకు మహోత్సవం కు సంబంధించిన గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్త, కార్యనిర్వాహణ అధికారి, గ్రామ పెద్దలు, వేద పండితులచే ముహూర్తం ఖరారు చేయటం జరిగింది. ఈనెల 26 వ తేదీన ప్రారంభమై నవంబర్ 9వ తేదీతో ముగియనున్నాయి. ఈ కొలుపుల మహోత్సవానికి సంబంధించినటువంటి లగ్న పత్రికను గ్రామ పెద్దలు కొల్లు పుల్లారెడ్డి, బొంతు సామి రెడ్డి వెద పండితుల దగ్గర నుంచి లగ్న పత్రికను అందుకున్నారు. ఈ కొలుపులు మహోత్సవంలో భాగంగా మొదటి రోజైన 26 వ తేదీన స్థానిక రామిరెడ్డి సెంటర్లో పురం ఏర్పాటు చేస్తారు. ముస్లిం సోదరులు జండాలతో తరలివచ్చి మదారు సాయిబుకి రొట్టెలు, చుట్టలను సమర్పిస్తారు. అనంతరం మధ్యారమ్మ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి పురం లో ఉంచి నైవేద్యాలు సమర్పిస్తారు గ్రామస్తులు. అదే రోజు రాత్రి స్థానిక లైబ్రరీ సెంటర్ పురం ఏర్పాటు చేసి ముత్యాలమ్మ, మారెమ్మ లకు పూజలు చేస్తారు, అలాగే గ్రామంలోని మహిళలు వారి గృహాల నుండి దీపారాధనలు తీసుకుని వచ్చి ముత్యాలమ్మ, మారెమ్మ లకు పూజలు చేస్తారు. నవంబర్ 9 ఉదయం 10:00 నుండి 11 గంటల మధ్యలో రథం ఊరేగింపు బయలుదేరి అమ్మవారి గుడికి చేరుతుంది. ఈ ఏడాది అమ్మవారి రథం గ్రామ బండిని కొల్లి వారు ఏర్పాటు చేస్తారు. ఈ గంగానమ్మ తల్లి కొలుపులు మహోత్సవానికి సంబంధించి కొల్లిపర గ్రామస్తుడైన భీమవరపు మధుసూదన్ రెడ్డి తన రచనతో ఒక గేయాన్ని రాసి పాడటం జరిగినది. ఈ పాటను మొదటి రోజు నుండి చివరి రోజు వరకు కొలుపులు ఏ విధంగా జరుగుతాయో అనే పద్ధతులు, పూజ కార్యక్రమంలు, విది విధానములు వివరించడం జరిగినది.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఎక్కడుంటే అక్కడే గ్రీవెన్స్

## – ఆధునిక "సవ్యసాచి" నరసరావుపేట ఎమ్మెల్యే

**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజా సంక్షేమంలో వినూత్న రీతిలో ముందంజలో నడుస్తున్నారు. 'ఎక్కడుంటే అక్కడే గ్రీవెన్స్' అనే సూత్రంతో ఆయన రోజువారీ దినచర్యను రూపొందించుకుని, ప్రజల సమస్యల పరిష్కారంలో అపారమైన ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు తన నివాసంలోనే సహాయం, న్యాయం, సమస్యల పరిష్కారం కోసం బాధితులు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ దృశ్యాన్ని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అక్కడే వారి ఫిర్యాదులను స్వీకరిస్తారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభమై, సాయంత్రం 11 గంటల వరకు కొనసాగుతూనే ఉంటుంది. స్వతహా డాక్టర్ అయినప్పటికీ, ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను నిర్వహిస్తూ, వైద్య వృత్తిపై ఉన్న మక్కువతో ప్రతిరోజూ వీలైన సమయంలో వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ సమయంలో కూడా న్యాయం కోసం తన వద్దకు చేరుకునే బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తూ, ఒకేసారి ఒకవైపు వైద్యం చేస్తూ, మరోవైపు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ఆధునిక 'సవ్యసాచి' బిరుదును సొంతం చేసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజల మధ్య అపారమైన ఆదరణను పొందుతున్నారు.శుక్రవారం ఉదయం తన సొంత హాస్పిటల్ అమూల్య నర్సింగ్ హోమ్‌లో వైద్య సేవలతో పాటు, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆయా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విధంగా ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారాలు కనుక్కోవడమే కాకుండా, వైద్య సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేస్తూ, నరసరావుపేట రాజకీయ, సామాజిక వర్గాల్లో ప్రత్యేక గుర్తింపును పొందుతున్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో ఆశాకిరణాలను నింపుతూ,



ఎమ్మెల్యేల పాత్రకు కొత్త ఆవిష్కరణలను చేర్చుతున్నాయి.

# న్యాయవాదుల సంక్షేమానికి, కుటుంబ భద్రతకు ఆరోగ్య భీమా కల్పించండి

## హైకోర్టు న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్



రాష్ట్రంలోని న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్య భీమా సదుపాయం కల్పించవలసిందిగా తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హైకోర్టు న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేస్తూ కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని న్యాయవాదులు నిత్యం ప్రజల హక్కుల పరిరక్షణలో, న్యాయవ్యవస్థ పటిష్టంగా కొనసాగేందుకు విశేష సేవలు అందిస్తున్నారు. అయితే అనారోగ్య పరిస్థితులలో అనేక న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అందువల్ల రాష్ట్రంలోని అన్ని న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్య భీమా సదుపాయం కల్పించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సదుపాయం అందించబడినచో, న్యాయవాదుల బిసంక్షేమానికి, కుటుంబ భద్రతకు ఇది ఒక గొప్ప ముందడుగు అవుతుంది.ఈ విషయాన్ని ప్రాధాన్యంగా పరిగణించి తగిన నిర్ణయం తీసుకోవలసిందిగా మనవి చే

# నందిగామ బార్ అసోసియేషన్ సీనియర్ జూనియర్ మరియు మహిళా న్యాయవాదులకు మనవి.



మన బార్ అసోసియేషన్ సీనియర్ గౌరవ సభ్యులైన సుంకర సూర్యనారాయణ (97)గారు ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యముతో హాస్పటల్లో మరణించి ఉన్నారు. వారి యొక్క పార్థివ దేహాన్ని గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులో గలవారి యొక్క అపార్ట్మెంట్ కు ( ఇంటి వద్దకు) తీసుకువచ్చినారు. కావున న్యాయవాదులందరూ మన సీనియర్ గౌరవ సభ్యులు శ్రీ సుంకర సూర్యనారాయణ గారి పార్థివ దేహాన్ని సందర్శించి ఘనమైన నివాళులు అర్పించవలసినదిగా కోరుచున్నాము. నందిగామ బార్ అసోసియేషన్ మరియు కార్యవర్గ సభ్యులు

# హోమ్ కంపోస్ట్ పై అవగాహన కార్యక్రమం

తెనాలి అక్టోబరు24(లక్ష్యంన్యూస్) పురపాలక సంఘం ఆధ్వర్యంలో 22,25వార్డులలోని అపార్ట్మెంట్లో శుక్రవారం హోమ్ కంపోస్ట్ ఎలా తయారు చేయాలి అనేదానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వచ్చినటు వంటి చెత్త, ఆహార పదార్థాలతో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు అని అపార్ట్మెంట్ ప్రజలకు



అవగహన కల్పించారు. కార్యక్రమం వార్డు కౌన్సి లర్లు షేక్. మహబూబ్ బాష, తాడిబోయిన రామయ్య, మునిసిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు,హెల్త్ ఆఫీసర్ మొవ్వా ఏసుబాబు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది, నాగరదీపికలు పాల్గొన్నారు.

# రేపు వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన



**తెనాలి అక్టోబరు24(లక్ష్యంన్యూస్)** వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య తెనాలి ఆధ్వర్యంలో 26వ తేదీ ఆదివారం ఉదయం స్థానిక నాజరపేటలోని అనుగోలు వారి వీధి లో నిర్మితమైన విద్యా శంకర భారతి నృసింహ సదనంలో బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్షులు అమ్మని సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం నరసింహ సదన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సమాఖ్య ఆధ్వర్యంలో ద్వితీయ కార్తీక సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం ఏడు గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం 9 గంటలకు బ్రాహ్మణ మహిళలచే లలితా సహస్రనామం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణలో కార్తీక దామోదర పూజ నిర్వహిస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సమారాధన కార్యక్రమానికి రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు వెలగలేటి గంగాధర్, ఆకెళ్ళ వెంకటనారాయణమూర్తి, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కోశాధికారి వి.ఎస్.ఎస్.వి. ప్రసాద్, గుంటూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకరమంచి లలిత శాస్త్రి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. తెనాలి పట్టణ పరిసర గ్రామాలలోని అన్ని శాఖల బ్రాహ్మణ కుటుంబాల వారు అర్చక శాఖల కుటుంబాల వారు సమారాధన కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు సమారాధన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. సమావేశంలో కుందేటి సుబ్రహ్మణ్యం దుబ్బా కౌండిన్య సాయి, తిరుమల రావు, అనిల్ కుమార్, కామేశ్వరరావు, దుబ్బా కిరణ్ సాయి, మేడూరు శ్రీనివాస్ మూర్తి ఆంజనేయులు, ఎల్లాప్రగడ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు, అక్టోబర్ 24 లక్ష్యం ప్రతినిధి**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు.జనవరిలో పంచాయతీరాజ్ మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం ఆరంభమైంది. గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు సాగనున్నాయి .మున్సిపల్ డివిజన్ల పరంగా ,మున్సిపాలిటీ



వార్డుల పరంగా ,ఎంపీటీసీ, జడ్పిటిసి పరంగా స్థానిక ఎన్నికలు జరగనున్నాయి .ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరును ,అప్డేట్ను జిల్లా అధికార యంత్రాంగం ప్రారంభించింది.ఈ నేపథ్యంలో పీరియాడికల్ తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అన్సర్ యతనిఖీ చేశారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, విపత్తులు అగ్నిమాపక శాఖ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మహిళా బజార్ ప్రారంభం



**గుంటూరు అక్టోబర్ 24 లక్ష్యం ప్రతినిధి**
.చంద్రమౌళి నగర్ మాజేటి రామ్ మండపంలో శుక్రవారం డిజిటల్ మహిళా బజార్ ఆరంభమైంది. ఎమ్మెల్యే మాధవి లాంచనంగా బజార్ను ప్రారంభించారు .ఆర్గనైజర్స్ దేవి రెడ్డి ,పూర్వజ తదితరులతో కలిసి ఎమ్మెల్యే మాధవి డిజిటల్ బజారులో ఏర్పాటుచేసిన సౌందర్య సాధనాలు ,దుస్తులు, గృహప్రకరణాలు, తినుబండారాలు, కళాఖండాలు ,ఆభరణాలను తిలకించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు, వెస్టర్న్ సంస్కృతి సాంప్రదాయాలకు చెందిన వివిధ ఐటమ్స్ ,డిజిటల్ మహిళా బజారులో ఉండడం అభినందనీయమన్నారు. రాజధాని ముఖ్యంగా నగరంలోని మహిళలంతాఈ డిజిటల్ మహిళా బజార్ ను సందర్శించి తమకు నచ్చిన ఐటమ్స్ ను సొంతం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవి పిలుపునిచ్చారు. అలాగే ఆర్గనైజర్ దేవి రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ మహిళా బజారును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మాచర్ల విద్యావేత్తలకు ప్రతిష్టాత్మక 'ఎడ్యుకాన్-2025 నేషనల్ అవార్డు'

- కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ శాస్త్రి, వాణి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ రమణకు విశిష్ట గౌరవం
- విశాఖపట్నంలో మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ప్రదానం





**మాచర్ల, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్ ):**
విద్యారంగంలో అద్భుతమైన కృషి చేసి, విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తున్న మాచర్లకు చెందిన ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలకు ప్రతిష్టాత్మక 'ఎడ్యుకాన్-2025 నేషనల్ అవార్డు' లభించింది. మాచర్ల కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జె.వి.ఎన్. రామకృష్ణ శాస్త్రి, 41 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన వాణివిద్యానికేతన్ ప్రిన్సిపాల్ కె.వి. రమణ ఈ విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు.దేశవ్యాప్తంగా విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి, వారిని సత్కరించేందుకు మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ , స్కూల్ ఆఫ్ వందర్ కిడ్స్, నిసా , అప్పుస్మా , ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు.గురువారం విశాఖపట్నంలోని హోటల్ ఫెయిర్‌ఫీల్డ్ మారియట్‌లో జరిగిన కార్యక్రమంలో వీరు ఈ అవార్డులను స్వీకరించారు. విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి భరత్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిసా అధ్యక్షుడు కులభూషణ్ శర్మ, అపుస్మా చీఫ్ మెంటర్ కృష్ణ రెడ్డి, తులసి విష్ణు ప్రసాద్, మధు, మల్లు బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు మల్లు రామునాయుడు మరియు మల్లు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, అవార్డు గ్రహీతలు రామకృష్ణ శాస్త్రి మరియు కె.వి. రమణకు వారి స్నేహితులు, సహచర ఉపాధ్యాయులు, కేసీపీ మేనేజ్‌మెంట్, వారి పాఠశాలల మేనేజ్‌మెంట్, బంధువులు, శ్రేయోభిలాషులు మరియు మాచర్ల నియోజకవర్గ అపుస్మా సభ్యులు అభినందనలు తెలిపారు. విద్యారంగానికి వారి సేవలు ఎంతో విలువైనవని పలువురు కొనియాడారు.

# ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం ఆగదు




**గుంటూరు అక్టోబర్ 24 లక్ష్యం ప్రతినిధి**
మున్సిపల్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించే వరకు పోరుబాట తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి హెచ్చరించారు. శుక్రవారం ఒకటో డివిజన్లోని సానిటరీ కార్యాలయం వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, మేనమేషాలు లెక్కిస్తూ మొండి చేయి చూపుతుందన్నారు. గురువారం జరిగిన చర్చల్లో సైతం ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించలేదన్నారు .ఈ నేపథ్యంలో శనివారం నగరంలో జరిగే బైక్ ర్యాలీని మున్సిపల్ కార్మికులంతా జయప్రదం చేయాలని మాల్యాద్రి పిలుపునిచ్చారు. అలాగే 27న ఆర్జెడి కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే వచ్చేనెల మూడు నుండి సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ ఆందోళనలో మున్సిపల్ కార్మికులంతాపాల్గొని జయప్రదం చేయాలని మాల్యాద్రి పిలుపునిచ్చారు.

# అక్టోబర్ 29,30,తేదీలలో సిడిఎంఏ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు

**- తాడేపల్లి ఎస్ఐ ప్రతాప్ కుమార్ కి సమ్మె నోటిస్ అందచేసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య**



**మంగళగిరి అక్టోబర్ 24 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీలలో రెండు సంవత్సరాలుగా పేరుకుపోయి ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ, అనుబంధం సంఘం) ఆధ్వర్యంలోఅక్టోబర్ 29,30 తేదీలలో రాష్ట్ర సిడిఎంఏ కార్యాలయం ఎదుట శాంతి యుత దీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు అన్నారు. సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును శుక్రవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రతాప్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా గండికోట దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు నవంబర్ 3వ తేదీ లోపు పరిష్కరించాలనరాష్ట్రవ్యాప్తంగా దఫ దఫల ఆందోళనకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టుతీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం,కనీసవేతనాలు అమలు చేయాలని అన్నారు. సానిటేషన్‌కార్మికులను, టాయిలెట్ కార్మికులను ఆప్కాస్ లో విలీనం చేయాలని బకాయి జీతాలు చెల్లించాలి, పర్మనెంట్ కార్మికులకు బకాయి డీఏ, సరెండర్ లీవ్ లు, ఎన్కాస్మెంట్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 11 పిఆర్సి అమలు చేయాలని తదితరసాధనకు కార్మికుల సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపరిష్కారానికి ఈ సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ పారిశుధ్య కార్మికులసమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.సమ్మె నోటిస్ అందచేసిన వారిలో ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య ఉన్నారు.

# నరసరావుపేట 31వ వార్డు ఇన్‌చార్జి మడక ప్రసాద్ ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్




**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 31వ వార్డు మూడు బావుల సెంటర్ వెళ్లే దారి పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువు బ్రిడ్జి (కట్ట) పొంగిపొర్లి, చుట్టుపక్కల రోడ్లపై మరియు ఇళ్లలోకి వర్షపు నీరు భారీగా చేరుతోంది. దీంతో ప్రజలు ఇళ్లలోనే ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి కూడా బయటకు రావడమే భయంగా ఉందని స్థానికులు తెలిపారు. నీటిలో విషపు జరాలు వస్తుండటంతో ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాల రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని, బ్రిడ్జి రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడం వల్ల ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయి అని ప్రజలు చెప్పారు.ఈ సమస్యలను తెలుసుకున్న 31వ వార్డు ఇన్‌చార్జి మడక ప్రసాద్ ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా మరమ్మతులు చేపట్టారు స్థానికులు ఇన్‌చార్జి మడక ప్రసాద్ ఆధ్వర్యంలో కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, బ్రిడ్జి తక్షణమే మరమ్మతులు చేయాలని మరియు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ క్రమంలో 31 వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆర్థిక సూత్రాలే సుస్థిర స్వేచ్ఛకు పునాది



న్యూఢిల్లీలోని జేఎన్‌యూ ప్రొఫెసర్, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్



BROWCHURE INAUGURATION

**- న్యూఢిల్లీలోని జేఎన్‌యూ ప్రొఫెసర్, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్**
**- విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన 'ఉద్భవ్యా' సిరీస్**

**చేబ్రోలు అక్టోబర్ 24( లక్ష్యం న్యూస్ )::**
చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో "ఉద్భవ్యా - ఇగ్నైటింగ్ విజ్డమ్, ఇన్‌స్పైరింగ్ చేంజ్" అనే నూతన కార్యక్రమ సిరీస్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఫారిన్ లాంగ్వేజెస్, మరియు ఆఫీస్ ఆఫ్ ది డీన్ - స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ముందుగా, "వాయిస్ ఆఫ్ విజ్డమ్: కన్వర్సేషన్స్ ఫర్ ఎ చేంజింగ్ వరల్డ్" అనే పేరుతో ప్రారంభమైన మొదటి చాప్టర్‌కి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సిరీస్‌లో భాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రతిష్ఠాత్మక వ్యక్తులు తమ అనుభవాలు, ఆలోచనలు విద్యార్థులతో పంచుకునే అవకాశం లభించనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ప్రొఫెసర్, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్ విద్యార్థులకు "ఫ్రీడమ్ ఇన్ ది ఏజ్ ఆఫ్ గ్లోబలైజేషన్" అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం ఇచ్చారు. "ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ఐదు ప్రాథమిక సూత్రాలు - అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం, సామాజిక భద్రత, ప్రజల భాగస్వామ్యం. ఇవే సుస్థిర ఆర్థిక స్వేచ్ఛకు పునాది కావాలి" అన్నారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మందగమనం దిశగా వెళు తున్నాయని, ఈ పరిస్థితి ఉన్న వ్యవస్థలపైనే సవాలు విసురుతోందని పేర్కొన్నారు. "సంక్షోభం అంటే కేవలం ఆర్థిక క్షీణత కాదు, అది ప్రస్తుత వ్యవస్థను ప్రశ్నించే, మార్పును కోరుకునే దశ" అని వివరించారు. పేదరికాన్ని పూర్తిగా అంతరించజేయడం కష్టమని, ప్రపంచ ఆర్థిక నిర్మాణంలో ఉన్న లోపాల వల్ల అది నిరంతరం పునరుత్పత్తి అవుతూనే ఉంటుందని వివరించారు. గ్లోబలైజేషన్ ప్రభావంలో వ్యక్తిగత స్వేచ్ఛ క్షీణిస్తున్నదని తెలిపారు. "నిజమైన స్వేచ్ఛ అంటే కేవలం రాజకీయ హక్కులు కాదు, ప్రతి వ్యక్తికి ఆర్థిక, సామాజిక, మానసిక స్వతంత్రత కలగడం. ఈ మూడు లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణం అవుతుంది" అని స్పష్టం చేశారు. గ్లోబలైజేషన్ ప్రపంచాన్ని ఆర్థికంగా ఏకం చేసినప్పటికీ, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అసమానతలను మరింతగా పెంచిందని అన్నారు. ప్రపంచ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల ఆర్థిక స్వేచ్ఛ రోజురోజుకీ తగ్గిపోతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, గ్లోబల్ మార్కెట్ ఒత్తిడికి లోనుకాకుండా తమ ఆర్థిక విధానాలను రూపొందించుకోవాలని సూచించారు. స్వేచ్ఛ అనేది ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవనోపాధి, విద్య, ఆరోగ్యం, అవకాశాలు లభించే సమాజాన్ని నిర్మించడం ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జ్ఞానం ఎప్పుడూ పంచుకున్నప్పుడే పెరుగుతుందని, ఒకరితో ఒకరు నేర్చుకోవడం, పరస్పర మేధో మార్పిడి సమాజ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు తమ మేధో పరిపక్వతను పెంపొందించుకోవడం, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు. భవిష్యత్తులో నాయకత్వం వహించాలంటే వినయంతో నేర్చుకోవడం, శ్రద్ధగా వినడం, పరిశీలనతో వ్యవహరించడం అత్యంత కీలకమన్నారు. ఒక మంచి మాట, ఒక స్ఫూర్తిదాయక ఆలోచన మన జీవితాన్ని సరైన దారిలో నడిపించగలదని ప్రేరణాత్మకంగా అన్నారు. తదనంతరం ప్రధాన అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మాచర్ల నూతన సీఐ వెంకటరమణకు జనసేన శుభాకాంక్షలు: శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు ఆకాంక్ష: ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు




**మాచర్ల:( లక్ష్యం న్యూస్ )**
మాచర్ల పట్టణానికి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణకు జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సీఐని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.సీఐ వెంకటరమణ పదవిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని బత్తుల బాబురావు ఆకాంక్షించారు. ముఖ్యంగా, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యల పట్ల మానవతా దృక్పథంతో స్పందించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకున్న గౌరవాన్ని మరింత పెంచే విధంగా, చట్టం అందరికీ సమానమనే స్ఫూర్తితో ఆయన పనిచేయాలని బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుంటుందని, మాచర్ల పట్టణానికి, ప్రజలకు మేలు జరిగే ఏ కార్యక్రమానికైనా జనసేన పార్టీ నాయకులుగా, న్యాయవాదిగా తమ పూర్తి సహకారం పోలీసు విభాగానికి ఎల్లప్పుడూ అందిస్తామని ఈ సందర్భంగా బత్తుల బాబురావు తెలియజేశారు.

# ప్రపంచ పోలియో దినోత్సవం పై అవగాహన కల్పించిన వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక

**తెనాలి అక్టోబరు24(లక్ష్యంన్యూస్)**
పట్టణము స్థానిక నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పోలియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.దీనికి ముఖ్య కారణం 1950వ సంవత్సరంలో జోనస్ సాల్క్అనునన్ను శాస్త్రవేత్త కిల్డ్ పోలియో వ్యాక్స్ ని కనుగొన్నారు. ఆయన పుట్టినరోజు అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా ఈ పోలియో దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. పోలియోని శిశు పక్షవాతం అనేది చిన్న పిల్లల్లో వస్తుందని పోలియో మైలైటిస్ అనే వైరస్ కారణంగా వస్తుందని ఇందులో పిల్లలు పక్షవాతానికి గురి అయ్యి కాళ్లు కానీ చేతులు కానీ లేదా కాళు చేతులు రెండు కానీ పడిపోతాయని దీనిని నివారించడానికి జోనస్సాల్క్ ఈ పోలియో వ్యాక్సిన్ కనిపెట్టగా అనంతరం 1961 లో ఆల్బర్ట్ సాబిన్ ఓరల్ లైవ్ పోలియో వ్యాక్సిన్ కనుగొన్నారని ఈ ఈ వ్యాక్సిన్ లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయుట ద్వారా మన ఆరోగ్య సిబ్బందిచే ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ కాలక్రమపట్టిక ఆధారంగా పుట్టినప్పుడు ఆరు వారాలు 10 వారాలు 14 వారాలు మరియు 16 నుంచి 18 నెలల వయసులో ఐదు మోతాదులుగా ఈ పోలియో వ్యాక్సిన్ వేయిచున్నామని, ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని మన దేశంలో ఈ పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించామని మన దేశం 27 మార్చి2014న పోలియో రహిత దేశముగా గుర్తింపు పొందిందని తెలిపారు. అయినప్పటికీ మన పక్క దేశాలలో ఈ పోలియో కేసులు ఇంకా నమోదు కావడం చే ఆ ప్రమాదము మనకు పొంచి ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ని ఉచితముగా వేస్తారని పిల్లలకి వ్యాక్సిన్ వేయించడం ద్వారా వారిలో శిశు పక్షపాతం రాకుండా కాపాడవచ్చునని తెలిపారు. పోలియో వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స లేదని నివారణ మార్గమని తెలిపారు. అందుకు కాలనుగునముగా కాలక్రమ పట్టికను అనుసరించి పిల్లలకు వ్యాక్సిలను షెడ్యూల్డ్ ప్రకారం వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, ఫార్మసిస్ట్ అరగల శిరీష, స్టాఫ్ నర్స్ సునీత, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కార్డెన్ సెర్చ్ లో అనధికార వాహనాలు, ఆయుధాలు స్వాధీనం..

## మాచర్ల పట్టణంలో ప్రత్యేక చర్యలు: ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం.వెంకటరమణ

**మాచర్ల: (లక్ష్యం న్యూస్ )**



పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు గురజాల ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం మాచర్ల పట్టణంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పాత మాచర్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంతం, వడ్డెర పాలెంలో ఈ తనిఖీ జరిగింది.వివరాలు వెల్లడించిన డీఎస్పీకార్డెన్ సెర్చ్‌లో 5 మంది సీఐలు, 10 మంది ఎస్సైలు, 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 32 మోటార్ సైకిళ్లు, 1 ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, 2 గొడ్డళ్లు, 2 కర్రలు, 2 ఇనుప పైపులను కూడా స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం. వెంకటరమణ తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా..ఈ నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పట్టణంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటరమణ, రూరల్ సీఐ నజీర్ భాష , పట్టణ ఎస్సై, రూరల్ ఎస్సై సంధ్యారాణి, వెల్దుర్తి ఎస్ఐ సుముద్ర వల్లీ, విజయపురి సౌత్ ఎస్ఐ అశోక్ కుమార్, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తెనాలి అక్టోబర్24(లక్ష్యంన్యూస్)**
11కె.వి.విద్యుత్ లైన్ లు మరమత్తులు, లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించుపనులు జరుగుతున్న కారణంగా శనివారం తెనాలి టౌన్, బుర్రిపాలెం రోడ్, గాంధీచౌక్, శివాజిచౌక్, కవిరాజ పార్క్ రోడ్, నందులపేట, యడ్లపాటి వెంకటరావు రోడ్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని. వినియోగదారులు గమనించి డిపార్టుమెంటు వారికి సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం ప్రకటన లో తెలిపారు.

## పడమటి రాజగోపురం వద్ద నూతనంగా నిర్మించిన విశ్రాంతి హాలు మరియు బుకింగ్ కౌంటర్స్ ను ప్రారంభించిన ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ.





అన్నవరం లక్ష్యం ప్రతినిధి... ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు పడమటి రాజగోపురం వద్ద భక్తుల విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు, బుకింగ్ కౌంటర్స్ ప్రసాదం కౌంటర్ బుకింగ్ కౌంటర్స్ ప్రసాదం 2.5 కోట్ల వ్యయంతో టెన్సల్ షెడ్ నిర్మించిన లారాస్ ల్యాబ్ యాజమాన్యం వీటిని ప్రారంభించిన ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ. అనంతరం శ్రీ స్వామివారి దర్శించి అన్నదానం పై టీవీ5 లో వచ్చిన కథనం పై భోజనం విషయంలో ఎట్లా ఉంది బాగుందా,లేదా అని అన్నదానాన్ని పరిశీలించి భక్తులను అడిగి తెలుసుకున్నరు. భక్తులు అందరూ కూడా అన్నీ బాగానే ఉన్నాయని సమాచారం ఇవ్వడంతో సంతృప్తి చెందిన ఎమ్మెల్యే సత్యప్రభ. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఐవీ రోహిత్, ఆలయ కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావు, లారస్ ల్యాబ్ యాజమాన్యం పలువురు ప్రజలు కూటమి నాయకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో ఘనంగా ప్రపంచ పోలియో దినోత్సవం

**దెందులూరు, అక్టోబర్ 24:( లక్ష్యం)**



దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో ప్రపంచ పోలియో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జె,సిరి మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన డాక్టర్ జోనాస్ సాల్క్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ముఖ్య ఉద్దేశం పోలియోకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలకు అవగాహన కల్పించడం. 2025 సంవత్సరం పోలియో దినోత్సవం యొక్క థీమ్ పోలియోను అంతం చేయండి.ప్రతి బిడ్డ , ప్రతీ టీకా ,ప్రతి చోటా పోలియో వ్యాక్సిన్ అభివృద్ధి ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులలో అలాగే పక్షవాతం, మరియు మరణాలలో గణనీయమైన తగ్గుదలకు కారణమయ్యింది .అదేవిధంగా విద్యార్థులు గ్రామంలో పోలియోపై అవగాహన ర్యాలీ ని చేపట్టారు. వివిధ రకాల నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు . విద్యార్థులు మానవహారం గా నిలబడి పోలియోపై అవగాహన ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సిగ్నల్ అంశాలపై శిక్షణ

**దెందులూరు, అక్టోబర్ 24:(లక్ష్యం)**




మండలంలోని కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏలూరు జిల్లాలోని 25 పీఎంశ్రీ పాఠశాల విద్యార్థులకు పెట్రోల్ లీడర్ క్యాంప్ రెండవ రోజు శుక్రవారం రాష్ట్ర శిక్షణ అధికారులు డి ప్రసాద్ మరియు ధనలక్ష్మి వివిధ రకాల ముడులు తాడులతో, కర్రలు ఉపయోగించి వేయదగ్గ ముడులు మరియు ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే చేయవలసిన ప్రథమ చికిత్స, సిగ్నల్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో విద్యార్థులు స్వయంగా పలు అంశాలను నేర్చుకున్నారు. రెండవ రోజు శిక్షణ కార్యక్రమాలను స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ భాస్కర్ కుమార్ పర్యవేక్షించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ , వారి ఉపాధ్యాయ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిగా

### తాడువాయి రామకృష్ణ నియామకం



**గుంటూరు అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్::**

బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిగా రామకృష్ణను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ గారికి బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ గారికి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు గారికి మరియు రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు ఎన్నో సం || లుగా పార్టీ లో వివిధ కార్యక్రమాలు మరియు బాధ్యతలను క్రమశిక్షణ తో చేయటం పార్టీ గుర్తించి గురుతర భాద్యతలను ఇవ్వటం దాని అనుగుణంగా పనిచేస్తానని బిజెపి పార్టీ యొక్క మరియు ప్రధాని నరేంద్ర మోడీ గారియొక్క పలు ప్రయోజనాలను, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ పథకాలను అలానే రాష్ట్ర లోని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురుంచి వాడ వాడల గ్రామం నుండి పట్టణం వరకు అందరికి తెలిసేలా పనిచేస్తానని తెలుపటం జరిగినది.

## మాచర్ల పట్టణానికి, లిఫ్టలకు రేపు విద్యుత్తు బంద్

### అణుపు, కొప్పునూరు, పరాశక్తి ఫీడర్లలో నిర్వహణ పనులు

**మాచర్ల, అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్ ):**

నిర్వహణ పనుల కారణంగా మాచర్ల పట్టణంతో పాటు రెండు లిఫ్ట్ ఇరిగేషన్ కుశనివారం, విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. రామయ్య తెలిపారు. 33 కెవి అనుపు, 33 కెవి కొప్పునూరు, 33 కెవి పరాశక్తి ఫీడర్లకు సంబంధించి లైన్ల మెయింటినెన్స్ పనులు చేపట్టనున్నందున, ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.దీని వలన మాచర్ల టౌన్, అణుపు లిఫ్ట్ ఇరిగేషన్, కొప్పునూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## కర్నూలు బస్సు దుర్ఘటన అత్యంత విషాదకరం


## మృతుల కుటుంబాలకు నా ప్రగాఢసానుభూతి తెలియచేస్తున్నాను : ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**

కర్నూలు జిల్లా చిన్నటేకూరు బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం.ప్రైవేట్ బస్సును బైక్ ఢీకొన్న ఘటనలో 20 మందికి పైగా సజీవదహనం అయ్యారన్న వార్తతో దిగ్భ్రాంతికి గురయ్యాను. ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, మితిమీరిన వేగం పనికిరాదని ఈ ఘటనతో మరోసారి రుజువైంది. తమ వారిని కోల్పోయిన కుటుంబాల దయనీయ



పరిస్థితి చూస్తే మనసు తరుక్కుపోతోంది. దుర్ఘటనపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపించి, ప్రమాదానికి



బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## రచ్చబండ కార్యక్రమం - మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న పెందుర్తి మాజీ శాసనసభ్యులు:: అన్నంరెడ్డి అదీప్ రాజ్







**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 24::**

పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం సబ్బవరం మేజర్ పంచాయతీలో రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారు పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు అధ్యక్షతన సబ్బవరం సర్పంచ్ దేద్దం ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు.ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం.కావున ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ రద్దు చేసి వరకు మన గళాన్ని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోకం రామానాయుడు, గండి రవికుమార్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటన రాము,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్,మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు,వనం అచ్చంనాయుడు, సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, సబ్బవరపు నారాయణ మూర్తి,బోని నాయుడు, బలిరెడ్డి కనకరాజు,గొర్ల రాజేష్,మాజీ పాక్స్ చైర్మన్ కాపుశెట్టి శేష బాబు,ఎంపీటీసీ బోకం బాలు,గవర రాజు, కోటన వెంకట రమణ,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, ఎడ్ల నాయుడు,సబ్బవరపు నాగభూషణ, సబ్బవరపు సత్యనారాయణ,సేనాపతి దుర్గా, ఎన్ పి రాజు,దుర్గా ప్రసాద్,ఎర్ర శ్రీను, మళ్ళ కోటి, బిశెట్టి వెంకట రావు, కర్రి రాజు, మొల్లి చిన్నారావు,గోలజన దుర్గా ప్రసాద్, దెద్దం పద్మ,దువ్వి దుర్గాలు, మోపాడ చందు,చిత్రాడ శ్రీను,బోలెం బూర్రాజు ,తుంపల శివ,సురేష్,సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గౌరవరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

బిజగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన 9 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందచేసి.బిఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం కాపాడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.తాతయ్య సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ?3,09,390 విలువైన చెక్కులను గ్రామంలోని 9 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు & గౌరవరం




పిఎసిఎస్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, సాధినీడి శేషగిరి, దుగ్గిరాల మహేష్, బుజ్జిబాబు, రమేష్, సయ్యద్ జాన్ బాషా, ధనయ్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.


## ప్రైవేటు ట్రావెల్స్ సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోండి

### ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్



**పెద్దకాకాని, అక్టోబర్24. లక్ష్యం న్యూస్:**

కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని. గాయపడిన వారి కి మెరుగైన వైద్యం అందించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నన్నపనేని శివాజీ, ముజఫర్ అహ్మద్ లు డిమాండ్ చేశారు. ఒరిస్సా రాష్ట్రంలో కేవలం 43 సీటింగ్ కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిషన్ తీసుకొని స్లీపర్ కోచ్ గా మార్చి అక్రమాలకు పాల్పడిన కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో చనిపోయిన 19 మంది ప్రయాణికుల కుటుంబాలకు వారు సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వాలు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఆర్టీసీ సంస్థలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహనాల చట్టంలో సవరణలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్టీసీని ముంచేసారని రాజకీయ నాయకులు ప్రైవేట్ ట్రావెల్స్ అక్రమాలకు ప్రయాణికులు బలైపోతున్నారని గతంలో పాలేగాం దగ్గర జబ్బర్ ట్రావెల్స్ యాక్సిడెంట్ లో 44 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కాంట్రాక్ట్ కార్య ఇయర్ పర్మెంటు ఇతర రాష్ట్రాలలో తీసుకొని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఈ బస్సులు హద్దు అదుపు లేకుండా ఆన్ లైను రిజర్వేషన్లు బుక్కు చేస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా స్టేజి క్యారియర్ గా నడుపుతున్నారు రాజకీయ నాయకుల బినామీ పేర్లతో నడుస్తున్న ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సంస్థలపై రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రమాదానికి గురైన కావేరి ట్రావెల్స్ బస్సు డిజైన్ లో తప్పులు ఉన్నాయని ప్రమాదానికి గురైన బస్సు పెండింగ్ చలానాలు 23,120/- రూపాయలు పెండింగ్ ఉన్నట్లు అధికారులు తెలియజేయడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని అన్నారు. సాధారణ ప్రజల వాహనాలు సీజ్ చేసి పెండింగ్ చలానాలు వసూలు చేసే అధికారులు బడా




కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల యజమానులు రాజకీయ నాయకుల పలుకుబడిని ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని మృతి చెందిన వారికి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ బస్సులు బలోపేతం చేసి ప్రజలకి మెరుగైన రావణా సౌకర్యం కల్పించాలని ప్రైవేట్ బస్సులు నిషేధించాలని డిమాండ్ చేశారు

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 19 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 24:**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 19 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 19 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 03, 3వ జోన్ కు 05, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 03, 6వ జోన్ కు 02, 8వ జోన్ కు 05 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# కొలికపూడిదుస్ప్రచారం పై ఖండన తంగిరాల సౌమ్య, నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,

**వివాదాల పరిష్కారంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నందిగామ నియోజకవర్గాన్ని, ప్రజాప్రతినిధులను అనవసర వివాదాల్లోకి లాగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము! - తంగిరాల సౌమ్య, నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్**

తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తమ వివాదాలను సమర్థించుకోవడానికి, మా నందిగామ నియోజకవర్గాన్ని, ఇక్కడి ప్రజాప్రతినిధులపై అసత్య ఆరోపణలతో అకారణంగా వివాదంలోకి లాగాలని ప్రయత్నించిన తీరు తీవ్ర అభ్యంతరకరం, దురదృష్టకరం. నిన్నటిదాకా 'నా దైవం' అంటూ కీర్తించిన ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) పై అర్థరహితమైన నిందలు వేయడాన్ని కూడా తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు.

**రాజకీయ అపరిపక్వత: తన ఒంటికి అంటిన బురదను ఇతరులకు రుద్దాలని చూడడం....**

ఏ ప్రజా ప్రతినిధి అయినా తమ సమస్యలను, నియోజకవర్గ అంశాలను పార్టీ యొక్క అంతర్గత వేదికల్లో, అధిష్ఠానం వద్ద మాత్రమే చర్చించి సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఈ కనీస రాజకీయ క్రమశిక్షణను విస్మరించి, తన ఒంటికి అంటుకున్న 'బురద'ను కడుక్కోవడానికి బదులు, దాన్ని పక్కవారిపైనా పూయాలని చూడటం రాజకీయ అపరిపక్వతకు పరాకాష్ట. మీడియాలో బహిరంగ చర్చల ద్వారా వ్యక్తిగత సమస్యలు జటిలమవుతాయే తప్ప, పరిష్కారం లభించదు.

ఈ రకమైన క్రమశిక్షణా రాహిత్యం పార్టీ ప్రతిష్ఠకు తీరని భంగం కలిగిస్తుంది. ఇది తక్షణమే ఆగిపోవాలని అధిష్టానం దృష్టికి తెలియజేస్తున్నాను.

విజయవాడ ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) తో నందిగామ ఎమ్మెల్యేగా నాకు, మా నియోజకవర్గానికి ఎలాంటి విభేదాలు లేవని, మా మధ్య అత్యంత సమన్వయం ఉందని సగర్వంగా తెలియజేస్తున్నాను. కొలికపూడి చేస్తున్న అసత్య ప్రచారాలు మా దృఢమైన అనుబంధాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేవు.

**అభివృద్ధి సారథ్యం:** మా నందిగామకు కొత్త దశ–దిశ నిర్దేశించే అనేక ముఖ్యమైన ప్రాజెక్టుల వెనుక చిన్ని కృషి అమూల్యమైనది: వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, ఆయుష్ హాస్పిటల్, రైల్వే లైన్ అభివృద్ధి, అలాగే తాగునీటి మరియు సాగునీటి పథకాల పునరుద్ధరణకు నిధుల కేటాయింపులు సాధించడంలో ఆయన పాత్ర అత్యంత విలువైనది.

**నాయకత్వ పర్యటన:** మా ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ని మొట్టమొదటిసారి »P-FouR కార్యక్రమం ప్రారంభోత్సవానికి నందిగామకు తీసుకురావడంలో ఎంపీ సహకారం కీలకం

ఇలాంటి దృఢమైన సహకార అనుబంధంపై విభేదాలున్నట్లు అసత్య ప్రచారం చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించాలనే నిస్సిగ్గు ప్రయత్నం తప్ప మరొకటి కాదు.


**నిరాధార ఆరోపణలు: ఇసుక, మున్సిపల్ ఎన్నికల వాస్తవాలు:**


మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల విషయంలో కొలికపూడి చేసిన వ్యాఖ్యలు నిజం లేని ఆరోపణలు. సమాన స్థాయి



కలిగిన సీనియర్ నాయకులలో సమతుల్యత సాధించడానికి కొంత సమయం పట్టింది అంతే పార్టీ మార్గదర్శకాలు, సూచనలను అనుసరించి, ఎంపీకేశినేని శివనాద్ చిన్ని తో సంపూర్ణ ఏకాభిప్రాయంతోనే తుది నిర్ణయం తీసుకున్నాము ఇందులో ఎవరి జోక్యం, విభేదాలు లేవనేది వాస్తవం నందిగామ ప్రజలందరికీ తెలుసు.ఇక, ఇసుక గురించి ఆయన మాట్లాడిన వ్యాఖ్యలు అర్థరహితం. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉన్న చోట ఉచితంగా తోలుకెళ్తున్న సందర్భంలో, అది అక్రమ ఆదాయం అయ్యే అవకాశమే లేని పరిస్థితి ఉంది. వాస్తవాలు తెలియకుండా బురద జల్లాలనే ధోరణిని తీవ్రంగా నిరసిస్తున్నాము. కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ సీనియర్ నాయకుడిగా, తనకు ఏర్పడిన సమస్యను రాజకీయ పరిణతితో, పార్టీ అధిష్ఠానం వద్ద చర్చించి, సామరస్యంగా పరిష్కరించుకోవాలి. వ్యక్తిగత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మీడియాలో నిరాధారమైన ఆరోపణలతో ఇతరులను వివాదాల్లోకి లాగాలనే వైఖరిని మేము మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నాము. పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ఈ తరహా వ్యాఖ్యలు వెంటనే నిలిపివేయాలంటూ తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మర్రి రాజశేఖర్





**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**

పర్చూరునియోజకవర్గంఅన్నంబొట్లవారిపాలెం గ్రామ వాస్తవ్యులు గోరంట్ల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ నందు ఘనంగా జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్,పమిడి శ్రీనివాస్ హాజరై కాబోయే నూతన వధూవరులు రమ్య.- దినేష్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలుతెలియజేశారు. మద్దిరాల వాస్తవ్యులు పయ్యావుల భాస్కరరావు మనమరాళ్ల నూతన వస్త్ర బహూకరణ వేడుక చిలకలూరిపేట పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై చిన్నారులు గీతికా చౌదరి - కీర్తన చౌదరి లను ఆశీర్వదించరు.కార్యక్రమంలో వాసు,చాపలమడుగు నరసింహారావు,మాలెంపాటి సుబ్బారావు తదితరులున్నారు.

# నవంబర్ నేల లోపు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ పనులు

## త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన - జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్):**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ లోపు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో తాగునీటి సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదిన నాణ్యమైన పనులు చేపట్టాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, జడ్పీ నిధుల నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే పలు అభివృద్ధి పనులు, సంబంధిత హెచ్ ఓ డి లు, జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ అభివృద్ధి పనులు పరిశీలించాలని ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ, సిబ్బంది, కాంట్రాక్టర్ లతో ప్రతిరోజు అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించుకుని పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో జరిగే త్రాగునీటి పైపు లైన్ మరమ్మత్తు పనులు, శానిటేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.




వివిధ గ్రామాలలో త్రాగునీరు అందించడానికి పంప్ సెట్స్, పైప్ లైన్లు, విద్యుత్ సౌకర్యం, మీటరు మొదలైనవి అమర్చారా లేదా పరిశీలించాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన బిల్లులు ఇచ్చేటప్పుడు సంబంధిత డిఈ చెక్ లిస్ట్ తో కూడిన బిల్లులతో జడ్పీ సీఈఓ కి బిల్లులు అందజేయాలని తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం, జడ్పీ నిధుల నుంచి బిల్లులకు సంబంధించిన అంశాలపై నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనలో భాగంగా గ్రామ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పలు అంగనవాడి కేంద్ర భవన నిర్మాణాలు, మరమ్మత్తులు,




త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టాలని ఆదేశించారు, 15 ఆర్థిక సంఘం నిధులు ద్వారా జిల్లాలో పి ఆర్ ద్వారా చేపట్టే పనులు నవంబర్ మాసం లోపల పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుసంధానం కాని గ్రామాల స్థితిని సమీక్షించి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ద్వారా డిఎంఎఫ్ గ్రాంట్ కింద గ్రావెల్ ఫార్మేషన్ వరకు పనులను ప్రతిపాదించాలి అని అధికారులను ఆదేశించారు. రోడ్ల పనులకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ స్థితిపై సమీక్ష చేసి, వివరాలను సమగ్రంగా సమర్పించాలని సూచించారు. పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ ఈ ఈ కె.ముత్తయ్య, పి.ఐ.యు సంపత్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం జిల్లా అధికారి టి. చంద్ర శేఖర్ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ లో ఖాళీ నర్సు పోస్టులను భర్తీ చేయాలి

## సూపరెండెంట్ కు వినతిపత్రం అందజేసిన ఏపీ జిఈఏ సభ్యులు



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 23:**

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయని గా రోగులకు సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 108 నర్సింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సూపర్నెంట్ డాక్టర్ ఐ.వాణీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.రాజశేఖర్ రెడ్డి, ఏపీ జిఈఏ నర్సింగ్ వింగ్ ప్రతినిధులు వి. ఉషాకుమారి, జైతు రవీంద్రనాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీహెచ్ లో 34 హెడ్ నర్సు, పది రెగ్యులర్ స్టాఫ్ లు, 43 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ లు అలాగే ట్రామా కేర్ లో 21 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని తక్షణమే భర్తీ చేసే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో పాటు ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇంత పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఉద్యోగులపై విపరీతమైన పని భారం పడుతుందని, రోగులకు అందించాల్సిన సేవల నాణ్యత తగ్గుతుందని వారు అన్నారు. సిబ్బంది కూడా తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి గురవుతున్నారని, ఒక్కొక్క హెడ్ నర్స్ మూడు నుంచి నాలుగు వార్డులు పర్యవేక్షణ చేయాల్సి వస్తుందన్నారు. తక్షణమే ఈ పోస్టులు భర్తీకి సంబంధించిన విషయంపై డిఎంఈ,డైరెక్టర్ అఫ్ హెల్త్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. దీనిపై సూపర్డెంట్ సానుకూలంగా స్పందించారు.

# నేడు నాయుడుపేట కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం- పేట ఏ.ఈ.ఈ ఎన్ శివశంకర్.

**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )అక్టోబర్24:-**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కొరకు శనివారం ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ ఈ ఎన్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట పట్టణం లోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి మార్కెట్ ఫీడర్ 11 కెవి శివాలయం ఫీడర్ లో అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. నాయుడుపేట పట్టణంలోని తేజ సెంటర్,మంగపతి నాయుడు నగర్, కుమ్మరి వీధి,బేరిపేట,ఆర్ముగనగర్,రజకుల కాలనీ,మార్కెట్ వీధి,శివాలయం వీధి ,చిన్న దర్గా రోడ్,బ్రాహ్మణ వీధి,గిండివారి తోట,బజార్ వీధి , గరిడి వీధి,విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖఅధికారులకు సహకరించాలని ఏ ఈ ఈ శివశంకర్ కోరారు.



# మాచర్లలో ఉపాధిహామీ రికవరీల పై విజిలెన్స్ కొరడా:

**మాచర్ల, అక్టోబర్ 24 : (లక్ష్యం న్యూస్)**




మాచర్ల మండలంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీ రికవరీల పై జిల్లా విజిలెన్స్ అధికారి కె.హీరాలాల్ తీవ్రంగా స్పందించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణి కుమార్ నాయక్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రికవరీ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న రికవరీ మొత్తాలను తక్షణమే చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు.

**ఆర్.ఆర్. యాక్ట్ ద్వారా రికవరీ:**

ఈ సందర్భంగా ఏపీఓ నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రికవరీ మొత్తాలను చెల్లించని వారిపై యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుని రికవరీ చేయబడుతుందని స్పష్టం చేశారు. ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్ మాట్లాడుతూ, రికవరీ ఉన్న సిబ్బంది అందరికీ వెంటనే నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఆధారాలు చూపకపోతే మొత్తం చెల్లించాల్సిందే:**

అసిస్టెంట్ విజిలెన్స్ అధికారివిజయ మాట్లాడుతూ, రికవరీ పెండింగ్‌లో ఉన్నవారు తమ వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే చూపించుకోవచ్చని, లేనిచో మొత్తం బకాయి మొత్తాన్ని తప్పనిసరిగా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజాధనం వృథా కాకుండా పారదర్శకతను పెంచాలనే లక్ష్యంతో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడి జి. సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి కుమార్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి విజయ కుమారి, ఏపీఓ నాగ శ్రీనివాస్, మాచర్ల మండల ఉపాధిహామీ సిబ్బంది, గురజాల క్లస్టర్ సిబ్బంది మరియు రికవరీ ఉన్న సిబ్బంది పాల్గొన్నారు. పెండింగ్ రికవరీలపై అధికారులు తీసుకుంటున్న కఠిన చర్యలు ఉపాధిహామీ సిబ్బందిలో కలకలం రేపాయి.

# "రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం"

గుంటూరు అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్):



జలవనరుల శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గం "రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఏపీజీఈఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు మరియు వాటికి సంబంధించిన పరిష్కారాలు గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ , వైద్య ఆరోగ్య శాఖ , ఐసిడిఎస్, నగర పాలక శాఖ మరియు NTEP కార్యక్రమానికి సంబంధించిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు -డీఎస్పీ యం.హనుమంతరావు



మాట్లాడుతున్న డీఎస్పీ యం.హనుమంతరావు

ముప్పాళ్ళ,అక్టోబర్ 24(లక్ష్యం న్యూస్): పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు,సత్తెనపల్లి డీఎస్పీ యం.హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధి మాదల గ్రామం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్డెన్ %డ% సెర్చ్ కార్యక్రమం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో గ్రామంలో సరైన పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, కర్రలు, బరిసెలు, ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఫుడ్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.సత్తెనపల్లి డీఎస్పీ యం.హనుమంతరావు మాట్లాడుతూ... రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పాత కేసుల నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య ఉన్నటువంటి విభేదాల కారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి టౌన్ సీఐ ఎన్.నాగమల్లేశ్వర రావు, సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐ పీ.కిరణ్, ఎస్సైలు మరియు 100 సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యావేత్త జె వి యన్ రామకృష్ణ శాస్త్రి కి విద్యా అవార్డు




**మాచర్ల : అక్టోబర్ 24 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )**

విద్యారంగంలో విశేషమైన కృషి చేసిన వారికి మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ వారు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ ప్రధానోపాధ్యాయులను గుర్తించి విద్యా అవార్డు ఇచ్చి సత్కరిస్తారు. ఈ సందర్భంగా 2025–2026 సంవత్సరానికి మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో, పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయు జె వి ఎన్ రామకృష్ణ శాస్త్రి కి ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపిక చేసి వారికి విశాఖపట్నం లో విద్యా అవార్డుతో ఘనంగా సత్కరించారు.

# పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడి గా పచ్చిగోళ్ల రవిచంద్



నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పాలపాడు గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల రవిచంద్ పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పల్నాడు జిల్లా డిఆర్వో ఏకా మురళిని మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్వో మురళి పచ్చిగోళ్ల రవిచంద్ ను శాలువా తో సత్కరించారు. అనంతరం పచ్చిగోళ్ల రవిచంద్ ను పలువురు సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్,జి.సాగర్ పాల్గొన్నారు.

# గుంటూరు జానీ గారి ఇంట బారసాల కార్యక్రమంలో డాక్టర్ గజ్జల బ్రదర్స్...



షేక్ వారి బారసాల కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి,నాగ భూషణ రెడ్డి...

సత్తెనపల్లి,అక్టోబర్ 24(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గుంటూరు జానీ మనవరాలి బారసాల కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి....ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి , రాష్ట్ర నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ రెడ్డి , అచ్యుత శివప్రసాద్ , వైస్ చైర్మన్ నాగూర్ మీరా , పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెద్దింటి నాగేశ్వరరావు , సత్తెనపల్లి నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ నాయకులు వల్లెం నరసింహారావు , పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు , నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ముదావత్ ఏడుకొండలు, తదితర నాయకులు పాల్గొన్నారు...

## ఇందూరి వారి అన్నప్రాసన కార్యక్రమంలో డాక్టర్ గజ్జల






**ముప్పాళ్ళ,అక్టోబర్ 24(లక్ష్యం న్యూస్):**
ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలోని శ్రీ మహంకాళేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు రుద్రవరం గ్రామానికి చెందిన ఇందూరి లోకేష్ రెడ్డి, శైలజల కుమార్తె జైత్విక అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి...ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నరసింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**
పురపాలకసంఘ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని తక్షణ సహాయక చర్యల కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా చెట్లు కూలిపోవడం, భవనాలు పడిపోవడం లేదా ఇళ్లలోకి నీరు చేరడం వంటి పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నంబర్ 08647-253994 కు సమాచారం అందించవలసిందిగా ఆయన సూచించారు.మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారుల ను ఆశీర్వదించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో మద్దిరాల గ్రామానికి చెందిన పయ్యావుల భాస్కరరావు మనవరాలి నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావుహాజరై, చిన్నారులు గీతిక చౌదరి, కీర్తన చౌదరి లను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా,నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, పిల్లి కోటేశ్వరరావు, జాష్టి రవి, రాయని శ్రీనివాసరావు, ఈదరవెంకటరావు, ఆళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి.**
విశాఖపట్టణం, అక్టోబర్ 24: గ్రామీణ మండలం చినగదిలి లో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పీర్ల మాన్యం రోడ్డుకు శంకుస్థాపన





**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**
నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని 29వ వార్డులో 16 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పీర్ల మన్యం రోడ్డుకు మున్సిపల్ డి ఈ రహీం శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,29వ వార్డు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బంది,సచివాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కౌలు రైతు సంఘం మహాసభను జయప్రదం చేయండి.. వై రాధాకృష్ణ

**యడ్లపాడు అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**
ఈనెల 29వ తేదీన యడ్లపాడు లోజరిగే కౌలు రైతుల సంఘం నాలుగవ జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి వై. రాధా కృష్ణ అన్నారు.గత జిల్లా మహాసభ 2022 లో సత్తెనపల్లి లో జరిగాయని ఈ మూడు సంవత్సరాల లో జరిగిన కృషి ని సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి కౌలు రైతులకు మరింత చేరువ కావాలని వారి సమస్యల పై పనిచేస్తూ , వారందరినీ ఐక్యం చేసే కృషి లో బాగంగా, వ్యవసాయ అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలను చర్చించడం కోసం ఈ మహాసభ లు జరుగుతున్నాయని అన్నారు. కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు కోసం పోరాడుతుందని,కార్డు పొందడానికి ఆటంకంగా ఉన్న 2019 పంట సాగు హక్కు చట్టం లో భూ యజమాని అంగీకారం తో కార్డు ఇవ్వాలన్న నిబంధన వలన వాస్తవ సాగు దారులైన కౌలు రైతులకు కార్డులు ఇవ్వడం లేదని,గ్రామం లో దరఖాస్తు చేసుకున్న కౌలు రైతుల ను గ్రామ సచివాలయం పరిధిలో రెవెన్యూ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతుల ను గుర్తించి కార్డులను మంజూరు చేయాలని కౌలు రైతుల సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన చట్టం తీసుకొచ్చి భూ యజమాని అనుమతి అవసరం లేకుండా కార్డులు ఇస్తామని ఎన్నికల్లో కౌలు రైతులకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన కౌలు చట్టం ముసాయిదా ని రూపొందించి నాలుగు ప్రాంతాల్లో సభలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకుందని, నూతన కౌలు చట్టాన్ని సమగ్రంగా పరిశీలించి కొన్ని మార్పులు చేర్పులతో 34 రకాల సవరణలు చేసి కౌలు రైతులకు అన్ని విధాలా ఉపయోగపడేలా కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచిందని, ఆ ముసాయిదా ను అసెంబ్లీ లో పెట్టి చట్టం చేయాల్సిన ప్రభుత్వం 16 నెలలు గడుస్తున్నా దాని ఊసే ఎత్తడం లేదని, వారు వ్యతిరేకించిన పాత చట్టాన్నే అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం లో 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కానీ ప్రభుత్వం పంట సాగు హక్కు పత్రాలు ఇచ్చింది 5 లక్షలు మంది కూడా లేరు. భూమి లేని కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అన్నదాత సుఖీభవ పధకం లో 20 వేలు అక్టోబర్ నెలలో ఇస్తామని ప్రకటించింది. కానీ దాని విధి విధానాలు ఇంతవరకూ ప్రకటించనేలేదు. గత ప్రభుత్వం విధానాలనే కొనసాగిస్తామని కూడా చెప్పలేదు. కులాల తో సంబంధం లేకుండా భూమి లేని కౌలు రైతులందరికీ పెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పారు. కానీ ఇంత వరకూ రైతు సేవా కేంద్రం లో గానీ , సచివాలయం లో గానీ అర్హులైన కౌలు రైతుల పేర్లు కూడా ప్రకటించలేదు. భూ యజమానులకు రెండవ విడత పెట్టుబడి సహాయం ఇవ్వడానికి సిద్ధమైన ప్రభుత్వం కౌలు రైతుల గురించి మాట్లాడకపోవడం శోచనీయం. పెట్టుబడి సహాయం ఒక్కటే కాదు , ప్రభుత్వ రాయితీలు ఏ ఒక్కటి కౌలు రైతులకు రావడం లేదు. వడ్డీ రాయితీ తో కూడిన పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వడం లేదు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఒక్కో రైతు కి పంట స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 2 లక్షల వరకు తాకట్టు లేని రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉన్నా అమలు చేయడం లేదు. భూ యజమానులకు మాత్రమే ఇస్తున్నారు. పేరుకు మాత్రమే పంట రుణాలు, పంటలు పండించే కౌలు రైతులు మాత్రం అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాల పై ఆధారపడి పంటలు పండిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టాల గురించి కౌలు రైతుల ను పట్టించు కునేదే లేదు. కనీసం వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట వేసిన కౌలు రైతుల ను ఈ క్రాప్ లో నమోదు చేయకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగా యజమాని పేరునే ఈ క్రాప్ లో నమోదు చేస్తున్నారు. చివరకు పంట చేతికొచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కనీస మద్దతు ధర లకు అమ్ముకోవాలన్నా కౌలు రైతులకు అవకాశం ఉండటం లేదు. బయట మార్కెట్లో అయిన కాడికి అమ్ముకొని పెట్టిన పెట్టుబడులు రాక , అప్పుల పాలౌతున్నారు.

వ్యవసాయం గిట్టుబాటు గా లేదని , ఇతర పనులు చేసుకుంటూ , ఉద్యోగాలు , వ్యాపారాలు, కాంట్రాక్టులు , కమీషన్ దారులుగా ఉంటూ వారి భూములను కౌలు కి ఇస్తున్నారు. వ్యవసాయాన్నే నమ్ముకొని ఇంటిల్లి పాది కష్టపడి



పని చేసి , కౌలు చెల్లిస్తూ , వడ్డీలు కడుతూ , మార్కెట్ లో దళారీ దోపిడీ కి గురి అవుతూ , ప్రభుత్వ సహాయానికి నోచుకోవడం లేదు. పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకు అందిస్తూ, ప్రజలకు అవసరమైన ఆహార పంటలను పండిస్తున్న కౌలు రైతుల గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. మన వ్యవసాయాన్ని మనం రక్షించు కోవాలి. వ్యవసాయం ఉంటేనే కౌలు రైతుల తో పాటు వ్యవసాయ కార్మికులు , వ్యవసాయం పై పరోక్షంగా ఆధారపడి వ్యవసాయ ఫలాలను అనుభవిస్తున్న మనందరం కలిసి కౌలు రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి. ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న విధానాలు మరో వైపు పెట్టుబడి దారీ ధనిక దేశాలు మన వ్యవసాయ ఉత్పత్తుల పై విధిస్తున్న సుంకాలు , వారి దిగుమతులపై మన దేశం విధిస్తున్న సుంకాలు లను ఎత్తి వేయాలని మన దేశ పాలకులపై అమెరికా సామ్రాజ్యవాదం తెస్తున్న వత్తిడీ , మన పాలకుల మౌనం , ధనిక , కార్పోరేట్ వర్గానికి లొంగుబాటు మన వ్యవసాయాన్ని, రైతాంగాన్ని తీవ్ర నష్టం లోకి నెడుతుంది. వీటన్నింటి పై ఈ నెల 29 జరిగే పల్నాడు జిల్లా కౌలు రైతుల సంఘం మహాసభ లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించు కోవడం జరుగుతుంది. కౌలు రైతుల సంక్షేమం కోసం జరిగే ఉద్యమం లో ప్రజలంతా సహాయ సహకారాలు అందించాలని వై రాధాకృష్ణ కోరారు.

# శ్రీశైల ధర్మకర్తల మండలి తొలి సమావేశం

**లక్ష్యం న్యూస్ శ్రీశైలం:**
శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి శుక్రవారం నాడు తొలి సమావేశం నిర్వహించబడింది. ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ఎ.వి.రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె.కాంతివర్ధిని, శంకరశెట్టిపిచ్చయ్య, జె.రేఖాగౌడ్, ఎ.అనిల్‌కుమార్, డి. వెంకటేశ్వర్లు, బి. వెంకటసుబ్బారావు, సిహెచ్ కాశీనాథ్, యం.మురలీధర్, సుబ్బలక్ష్మి, పి.యు. శివమ్మ, జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు కె.నాగమల్లేశ్వరరావు వి. కోటారెడ్డి, బి.చంద్రమౌళీశ్వరరెడ్డి, కె. సుధాకరరెడ్డి, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల




మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు.





నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సి.ఎస్.ఆర్. పరికరాల కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష...

**మాచర్ల సీహెచ్‌సీకి అవసరమైన పరికరాలపై వీసీ**
**నిధులు సద్వినియోగం కావాలన్న కలెక్టర్ కృతికా శుక్లా**

**మాచర్ల, అక్టోబరు 24: (లక్ష్యం న్యూస్ )**
మాచర్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా కొనుగోలు చేయాల్సిన ఆసుపత్రి పరికరాలపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి నిర్వహించిన ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మాచర్ల సీహెచ్‌సీకి అత్యవసరంగా అవసరమైన వైద్య పరికరాలను గుర్తించి, వాటి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులను సక్రమంగా, పూర్తి పారదర్శకంగా వినియోగించి, నాణ్యమైన పరికరాలను మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ పరికరాలు అందుబాటులోకి వస్తే, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఉన్న లోపాలు, అవసరాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పరికరాల కొనుగోలు పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# నరసరావుపేట 10 వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం





**నరసరావుపేట అక్టోబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలోని 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ మాగులూరి.రమణా రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అని తెలిపారు 10 వ వార్డు ఇంచార్జ్ మాగులూరి.రమణా రెడ్డి మాజీ కౌన్సిలర్ & మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్.

## శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఇ.ఓ బాధ్యతలు స్వీకరించిన ఏన్.సుజాత

**సింహాచలం లక్ష్యం ప్రతినిధి.విశాఖపట్నం అక్టోబర్ 24 :**
సింహాచలం దేవస్థాన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఎన్. సుజాత శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఎన్. సుజాత శుక్రవారం అధికారికంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఇఓ శ్రీమతి సుజాత మొదటగా శ్రీ అప్పన్న స్వామి వారిని దర్శించుకుని, ఆలయ పరిధిలో కప్పస్థంభం ఆలింగనం చేసి, బేడా ప్రదక్షిణం నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రధానాలయంలో దర్శనం చేసుకుని వేదపండితుల వేదాశీర్వచనాలు స్వీకరించారు. అనంతరము ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు మరియు అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణాధికారి



వాడ్రేవు రమణమూర్తి , ఈ.ఓ శ్రీమతి సుజాత గారికి స్వామివారి పటము, ప్రసాదాలు అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారులు, వైదిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ




**మధురవాడ లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 24**
శుక్రవారం ఎన్ జి జి ఓ ఎస్ కోలని వైభవ్ ఫంక్షన్ హల్లో పార్టీ అధ్యక్షులు,మాజీ సీఎం గౌరవ శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా అక్టోబర్-28తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలకు సంబంధించి"వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ,కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర పార్లమెంట్, పార్టీ మండల అధ్యక్షులు, సిటీ నాయకులు,సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,మాజీ రాష్ట్ర మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్& డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట అక్టోబరు 24 (లక్ష్యం న్యూస్):**

జిల్లాలో పత్తి కొనుగోళ్ల నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సీసీఐ కొనుగోలు కేంద్రాల వరకూ వెళ్లక ముందే ఆమోదయోగ్యమైన తేమ శాతం గురించి రైతులకు తెలియజేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల వద్దే తేమ శాతం చూసి కొనుగోలు కేంద్రాల వరకూ పంటను తీసుకువెళ్లాలా, లేదా అనే విషయంపై రైతులకు స్పష్టత ఇవ్వాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పత్తి కొనుగోళ్ల ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వారం వారం జిల్లాలో




మండలాల వారీగా పత్తి ఉత్పత్తి అంచనా వివరాలు సీసీఐకి అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. తేమ మీటర్లు అన్ని మార్కెట్ కమిటీల్లో అందుబాటులో ఉంచాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు తేమ మీటర్లను పరీక్షించిన తర్వాతే ఉపయోగించాలన్నారు. హెక్టారుకు 15 క్వింటాళ్ల వరకూ పంట కొనుగోలు చేయనున్నామని సీసీఐ అధికారులు తెలియజేశారు. కాపస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో గ్రామ వ్యవసాయ సహాయకులు చేపట్టే రిజిస్ట్రేషన్ ఆధారంగా కొనుగోళ్లు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే రైతులు కోరుకున్న తేదీలో కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ 150 జయంతి పోస్టర్ ఆవిష్కరణ...

## జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి..



**(లక్ష్యం న్యూస్)విజయనగరం...**
విజయనగరం, అక్టోబర్ 24: జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శుక్రవారం తన ఛాంబర్లో సర్దార్ 150 కార్యక్రమంలోభాగంగా యూనిటీ మార్చ్ ఆఫ్ మోడర్న్ ఇండియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత, ఐకమత్య భావనలను ప్రజల్లో ముఖ్యంగా యువతలో బలోపేతం చేయాలన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అక్టోబర్ 31 నుండి డిసెంబర్ 6 వరకు వివిధ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా యువతలో దేశభక్తి, సమైక్యత, సేవా స్ఫూర్తి విలువలను పెంపొందించాలని సూచించారు.జిల్లా స్థాయిలో కనీసం వెయ్యి మంది యువకులతో యూనిటీ మార్చ్ పాదయాత్రను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పాదయాత్రకు విజయనగరం జిల్లా నుండి ఇద్దరు ప్రతిభావంతులైన యువకులను ఎంపిక చేసి పంపించాలని ఆదేశించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకీకరణకు ప్రతీక. ఆయన ఆలోచనలు నేటి యువతకు ప్రేరణగా నిలుస్తాయని, ఈ వేడుకల ద్వారా సమైక్యత, సేవ, దేశప్రేమ వంటి విలువలు సమాజంలో మరింతగా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కార్యాలయ జిల్లా యువజన సమన్వయకర్త ప్రేమ్ భరత్ కుమార్, సెట్విజ్ మేనేజర్ ఏ.వి. రమణ, డీఎస్డీవో వెంకటేశ్వరరావు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు.



- పొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలి..
- చెరువులు,త్రాగునీటి ట్యాంకుల వద్ద ఎలాంటి పిచ్చి మొక్కలు ఉండకూడదు..
- నియోజకవర్గాల ప్రత్యక అధికారులు నియోజకవర్గంలో పర్యటించాలి..
- జిల్లాలో ఎన్ని ఎకరాల పంట నష్టం జరిగిందన్న వివరాలు సేకరించాలి..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

**(లక్ష్యం న్యూస్)బాపట్ల జిల్లా..**
బాపట్ల,అక్టోబర్ 24 : ఈ నెల 27 నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులు,రోడ్లు, వాగులు వంకలు వంటి అంశాలపై డిఆర్ఓ, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులందరు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు,గత నాలుగు రోజులుగా జిల్లా కురుస్తున్న వర్షాలకు రోడ్లు చెరువులు వాగులు వంకలు దెబ్బతిన్న వాటిని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి,జలవనరుల శాఖ అధికారులు పరిశీలించి సమన్వయంతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో కురుస్తున్న వర్షాలకు కొన్ని చోట్ల రోడ్లు,చెరువు కట్టలు కట్ అయ్యే అవకాశం ఉందని ముందుగానే గుర్తించి అక్కడ సిబ్బందిని నియమించాలని, రోడ్లు కట్ అయిన ప్రాంతంలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి ఉండడంతో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాలలో ఉన్న నీటిని వెంటనే తొలిగించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, మండలాల యం పి డి ఓ లను ఆదేశించారు.మండల వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న రైతులతో మాట్లాడి పొలాల్లో నిలిచి ఉన్న నీటిని తొలిగించే ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో ఎన్ని ఎకరాల లో వివిధ రకాల పంటలు పెట్టారు ఎన్ని ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న పూర్తి వివరాలను సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.నియోజకవర్గాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నియోజకవర్గాల ప్రత్యేక అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మండల స్థాయి అధికారులు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులకు సహకరించాలన్నారు. జిల్లాలో క్వారీలలో లో పనిచేసే కూలీలను గుర్తించి వారిని పనులకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మైన్స్ ఏ డి ని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఇంచార్జి డిఆర్ఓ ని కమాండింగ్ కంట్రోల్ రూమ్ నందు మూడు షిఫ్ట్ గా డ్యూటీలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఏమైనా ఎమర్జెన్సీ ఉంటే కలెక్టర్ గారికి ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు. నలుగురు మున్సిపల్ కమిషనర్లు 25 మంది ఎంపీడీవోలు ప్రతిరోజు వారి పరిధిలో పర్యటించి చేపట్టిన పనుల కు సంబంధించి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఇరిగేషన్ చెరువులు, త్రాగునీటి ట్యాంకులు వద్ద ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ.గంగాధర్ గౌడ్,బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీఓలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైబర్ నేరాలపైన భద్రత అవగాహన జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్..

**(లక్ష్యం న్యూస్)బాపట్ల...**
డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని తెలియని, లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థినులకు సైబర్ నేరాలు వాటి పర్యవసానాలు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అతి సరళంగా అర్థమయ్యే విధంగా విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో నుండే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరస్తుల వ్యవహార శైలి పట్ల అవగాహన కలిగి ఉండాలని, తద్వారా వారు అనేకులకు అవగాహన కల్పించగలుగుతారని, ఈ క్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు అయితే మరింత త్వరగా విషయ పరిజ్ఞానం పొందుతారని అందుకే జాతీయ హోం శాఖ వారు నిర్వహిస్తున్న జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్




కళాశాల ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. నేరస్థులు సాంప్రదాయ నేరాల నుండి సాంకేతిక నేరాలవైపు మారారని, ప్రస్తుత నూతన సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవన శైలిలో ఒక భాగం అయిపోవుట, దాని ఉపయోగం విరివిగా పెరిగిందని, దీనినే అదునుగా చూసుకున్న సైబర్ నేరస్తులు అనేక మందిని తమ వలలో వేసుకొని వారి నేరావృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. వీరిలో బాధితులు అనేకమంది విద్యావంతులు, టెక్నాలజీ గురించి తెలిసిన వారే ఉండటం బాధాకరమని తెలిపారు. సైబర్ నేరం జరిగిన గంటలోకే 1930 కి ఫోన్ చేయటం వలన ఫలితం ఉంటుందని ఎస్పి తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ డి. వెంకయ్య చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు, ఎస్పి ఇన్స్పెక్టర్ నారాయణ బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్, 300 విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సింహాచలం దేవస్థాన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన::ఎన్. సుజాత



**సింహాచలం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 24::**
ఉత్తరాంధ్ర ఆరోగ్యదేవుడైన దేవుడైన శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం కార్యనిర్వహణాధికారిగా (ఎఫ్.ఎ.సి) బాధ్యతలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత శుక్రవారం అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఈవో సుజాత మొదటగా శ్రీ అప్పన్న స్వామివారిని దర్శించుకుని, ఆలయ పరిధిలో కప్పస్థంభం ఆలింగనం చేసి, బేడా ప్రదక్షిణం నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రధానాలయంలో దర్శనం చేసుకుని వేదపండితుల వేదాశీర్వచనాలు స్వీకరించారు.అనంతరము ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి , ఈ ఓ సుజాత స్వామివారి పటము, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారులు, వైదిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్




**యన్టీఆర్ జిల్ల నందిగామ, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 24:**
ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా ఏ. సి పి., తిలక్ సూచనలు సలహాల మేరకు నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజున సి.ఐ. నాయుడు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విధ్యార్థి నీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో జరిగే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. జైలు, సీసీ .కెమెరాలు, డ్రోన్ కెమెరాలు,గన్, కమాండ్ కంట్రోలింగ్ వ్యవస్థ తదితర వాటి పనితీరు విషయాలను పోలీసులు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ. సూర్యవంశీ ,ఇతర పోలీసు అధికారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు..

### ఎస్ ఐ టి శివరామకృష్ణ



**యడ్లపాడు అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**
మండలం లోని కొండవీడు గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద నలుగురు వ్యక్తులు కోతముక్క (జూదం) ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.620 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐటి శివరామకృష్ణ తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రజలు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఇలాంటి చర్యలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ టి శివరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం ను పి పి పి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### గుంటూరులో నగర సమస్యలపై CPI నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ ఆవేదన



**గుంటూరు,అక్టోబర్ 24లక్ష్యం ప్రతినిధి**
గుంటూరు కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్లోని CPI కార్యాలయంలో ఆకిటి అరుణ్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన గుంటూరు నగరంలోని సమస్యలపై తన ఆవేదనను వ్యక్తం చేశారు మరియు వాటిని సకాలంలో పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. 1999లో నాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అభివృద్ధిచెందుతున్నటువంటిగుంటూరు నగర ప్రజల అవసరాల రీత్యా బృందావన్గార్డెన్స్ లో గలవెంకటేశ్వ్రరావు మెమోరియల్ ఆడిటోరియంను శంకుస్థాపన చేయడం జరిగిందని. నాడు నిర్మాణ వ్యయం సుమారుగా ఒక కోటి రూపాయలు భావించి ప్రారంభించారని కొంత నిర్మాణం జరిగిన అనంతరం నిలిచిపోయిందని సుమారు 26 సంవత్సరాలు కలుస్తా ఉన్న ఆడిటోరియం పూర్తి కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 సంవత్సరం నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరు నగర సమితిఆధ్వర్యంలో ఆడిటోరియంను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించడం స్థానిక ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు అందించడం, కమీషనర్ కలెక్టర్ గారి దృష్టికి కూడా ఈ సమస్యను చేరవేసే విధంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. మున్సిపల్ స్థలంలో నిర్మించబడి మున్సిపల్ నిధులు నిధులతో నిర్మించబడి కేవలం నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి కావడానికి సిద్ధంగా ఉన్నా ఆడిటోరియంలో పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు ధారాధత్వం చేయడం అన్యాయమని దీనినిసిపిఐవ్యతిరేకిస్తుందని, తక్షణమేఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటానికిసిద్ధమవుతామని వారు తెలిపారు. ప్రైవేట్ సంస్థలకులాభార్జనేధ్యేయంగా పనిచేస్తాయని,పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గుంటూరు నగరంలో ఉన్నటువంటి కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ లక్షల రూపాయలు ప్రజల వద్ద నుంచి వసూలు చేస్తున్నాయని, మండపం అద్దెతో సంబంధం లేకుండా కరెంటు బిల్లు వర్కర్స్ చార్జి జనరేటర్ చార్జ్ ఇతర మెయింటినెన్స్ రూపంలో అదనంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నాయని, మండపం లో డెకరేషన్, లైటింగ్ పేరుతో లక్షల రూపాయలు అన్యాయంగా వసూలు చేస్తున్నాయని ఏ ఒక్క దానికి రసీదు ఇవ్వడంలేదని వారు ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు వాటిపై నియంత్రణ లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో ఈ విధంగా విచ్చలడిగా దోపిడీకి పాల్పడుతున్నాయని అరుణ్ కుమార్ అన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO